# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ శనివారం, 01 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 203 పేజీలు 08 వెల : 6/-



## ఉత్తరాఖండ్‌లో ఘోరం..

### మంచులో చిక్కుకున్న 57 మంది కార్మికులు

### 32 మందిని రక్షించిన ఆర్మీ.. ముగ్గురికి గాయాలు.. ఆస్పత్రికి తరలింపు

**డెహ్రాడూన్:** ఉత్తరాఖండ్‌లో ఘోరం చోటు చేసుకున్నది. గత కొన్ని రోజుల నుంచి భారీగా కురుస్తున్న మంచు ఇక్కడ బీభత్సం సృష్టించింది. మంచు చరియలు విరిగి పడటంతో 57 మంది బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్ఓ) కార్మికులు వాటి కింద కూరుకుపోయారు. వారిలో 32 మందిని సహాయక బృందాలు రక్షించాయి. చమోలి జిల్లా మనా గ్రామం వద్ద ఈ ఘటన చోటు చేసుకున్నది. మిగతావారిని రక్షించేందుకు సహాయక, రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, అక్కడ వర్షం, భారీగా మంచు కురుస్తుండటంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రహదారి విస్తరణ, మనా నుంచి మనా పాస్ వరకు నిర్మించే రోడ్డు నిర్మాణ ప్రాజెక్టు కోసం ఒక కంపెనీ ఈ కార్మికులను నియమించు కున్నట్టు తెలిసింది. బద్రీనాథ్ గుడికి మూడు కిలో మీటర్ల దూరంలో రహదారి వద్ద ఈ మంచు చరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాద సమయంలో అక్కడ పనిలో ఉన్న 57 మంది కార్మికులు మంచులో కూరుకుపోయారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిలో 32 మందిని కాపాడిన ఆర్మీ.. మనా వద్ద ఉన్న క్యాంప్‌నకు వారిని తరలించింది. గాయాలపాలైన ముగ్గురు కార్మికులను ఆస్పత్రికి తరలించినట్టు జిల్లా యంత్రాంగం వివరించింది.

**కొన్ని రోజుల నుంచి భారీగా కురుస్తున్న మంచు :** సహాయక చర్యల్లో పాలు పంచుకోవటానికి ఇండియన్ ఆర్మీ, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటీబీపీ), రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డీఆర్ఎఫ్), జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం(ఎన్‌డీఆర్ఎఫ్)లు రంగంలోకి దిగాయి. మంచులోనే చిక్కుకొని ఉన్న మిగతా 25 మంది కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. గత కొన్ని రోజుల నుంచి భారీగా మంచు కురవటంతో చమోలి ఎగువ ప్రాంతాలలో కఠిన పరిస్థితులున్నట్టు అధికారులు తెలిపారు. భారీగా మంచు

మిగతా 8లో..

## కష్టపడి రాహుల్‌ని

# ప్రధానిని చేద్దాం

### కాంగ్రెస్‌కు మోడల్ స్టేట్‌గా తెలంగాణ

- 10 లోపు జిల్లా నామినేటెడ్ పోస్టుల భర్తీ
- టీపీసీసీ విస్తృత స్థాయి భేటీలో సీఎం
- ఫ్లెక్సీలతో కాదు.. ప్రజల్లో ఉంటేనే గెలుస్తాం : మీనాక్షీ నటరాజన్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ పార్టీకి మోడల్ స్టేట్‌గా తెలంగాణ మారనుంది. బీజేపీ చెప్పే గుజరాత్ మోడల్‌కు ప్రత్యామ్నాయంగా తెలంగాణ మోడల్‌ను కాంగ్రెస్ తీసుకోవచ్చు. ఇది.. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావణం తీసుకురానుంది. ఏడాది పాలనలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను నేతలే తీసుకోవాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గాంధీభవన్‌లో శుక్రవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష కుమార్ గౌడ్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల చైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడా జరగని కులగణనను పూర్తి చేయడం ద్వారా దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తు చేశారు. వంద శాతం పారదర్శకత, కచ్చితత్వంతో కుల గణన చేసినందునే.. దీనిని ఎవరూ కోర్టుల్లో సవాల్ చేయలేకపోతున్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు సైతం శాశ్వత పరిష్కారం చూపగలిగామని చెప్పారు. 55,163 ఉద్యోగాల భర్తీతోపాటు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 50 లక్షల కుటుంబాలకు ఉచిత కరెంటు, రూ.500కు గ్యాస్ సిలెండర్, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా.. వంటి పథకాలను ఏడాదిలోనే అమలు చేశామన్నారు. ఇలా.. అన్ని విధాలుగా తెలంగాణను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. "మంచిని మైక్‌లో, చెడును చెవిలో చెప్పాలని పెద్దలు చెబుతుంటారు. కానీ.. మనోళ్లు నా దగ్గరకు వచ్చినప్పుడు పథకాలు బాగున్నాయంటూ తలుపులు మూసి చెవిలో చెబుతున్నారు. బయట మైకులో మాత్రం ఎలా చెప్పాలో.. అలా చెబుతున్నారు. ఇది పార్టీకి తీవ్ర నష్టాన్ని తెచ్చి పెడుతోంది. అలా కాకుండా మంచిని మైకులో చెప్పి.. చెడును తన చెవిలో చెప్పాలి. పొరపాట్లు ఉంటే సరిదిద్దుకునే ప్రయత్నం చేద్దాం" అని వ్యాఖ్యానించారు.

కష్టపడ్డ వారికే పదవులు ఇచ్చాం : కాంగ్రెస్ అగ్ర నాయకురాలు

మిగతా 8లో..




## మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు గ్రీన్‌సిగ్నల్

### ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు కేంద్రం లేఖ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వరంగల్ జిల్లా మామునూరులో కొత్త ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్రం శుక్రవారం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు లేఖ ఇచ్చింది. త్వరగా పనులు చేపట్టాలని ఎయిర్‌పోర్ట్ అథారిటీని పౌర విమాన యానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు ఆదేశించారు. ఎయిర్‌పోర్ట్‌కు గ్రీన్‌సిగ్నల్ పడడంతో వరంగల్ ప్రాంతానికి ప్రయాణ సౌకర్యాలు మరింత పెరగనున్నాయి. విమానయాన విస్తరణ, వ్యాపారం, పర్యాటక రంగం అభివృద్ధి జరగనుంది. బీఆర్ఎస్ హయాంలో మాజీ మంత్రి కేటీఆర్ మామునూరు ఎయిర్‌పోర్ట్ కోసం ప్రత్యేక చొరవ చూపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మాణ సమయంలో జీఎంఆర్‌తో కుదిరిన ఒప్పందం ప్రకారం 150 కిలో మీటర్ల పరిధిలో 2029 వరకు మరో ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి, నిర్మాణం చేయొద్దని షరతు ఉంది. ఇదే వరంగల్ జిల్లా మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు ప్రతికూలంగా మారింది. కేటీఆర్ పలుమార్లు ఎయిర్‌పోర్ట్ అథారిటీతో సంప్రదింపులు జరిపారు. అవసరమైన భూమిని రైతుల నుంచి సేకరించి అథారిటీకి అప్పగిస్తామని కోరారు.

## మూడెకరాలకు రైతు భరోసా

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రైతు భరోసా పథకం లో భాగంగా మూడు ఎకరాల వరకు లబ్ధిదారులకు వెంటనే నిధులు మంజూరు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి ఆదేశించారు. శుక్రవారం ఉదయం ప్రజాభవన్ లో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామ కృష్ణారావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘు నందన్‌రావు, డైరెక్టర్ గో పి లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతు భ రోసా పథకం కింద లబ్ధి పొందిన రైతుల వివరాలను




గ్రామాల్లో ఫ్లెక్సీల ద్వారా ప్రచారం చేయాలని ఆదేశించారు. లబ్ధిదారుల పేర్లు అందరికీ కనిపించేలా, గ్రా మాల కూడళ్లలో వీటిని ఏర్పాటు చేయాలన్నారు.

## ఇంటర్ పరీక్షల పకడ్బందీగా నిర్వహించాలి

### రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి



5లో..

## బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే ఎవరినీ వదిలిపెట్టం

- సీఎం సొంత జిల్లా నుంచి చెబుతున్నా... కచ్చితంగా పింక్ బుక్కు మైంటైన్ చేస్తాం
- పింక్ బుక్కులో అందరి చిట్టా రాసుకుంటాం
- కార్మికుల ప్రాణాలంటే కాంగ్రెస్ కు లెక్క లేదా..?
- బీసీ రిజర్వేషన్ల పెంపునకు మూడు వేర్వేరు బిల్లులను పెట్టాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను వేధించే వారు ఎంత పెద్ద నాయకులైనా, అధికారులైనా వదిలిపెట్టేలేదే లేదని ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. "సీఎం సొంత జిల్లా నుంచి చెబుతున్నా... కచ్చితంగా పింక్ బుక్కు మైంటైన్ చేస్తాం. పింక్ బుక్కులో అందరి చిట్టా రాసుకుంటాం. మాకూ టైమ్ వస్తుంది... అప్పుడు అందరి సంగతి చెప్తాం" అని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. తెలంగాణ జాగృతి అధ్వర్యంలో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనడానికి శనివారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనకు విచ్చేసిన



ఎమ్మెల్సీ కవిత సింగోటంలోని శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారి దేవాలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... మంత్రి జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్ కార్యకర్తలను తీవ్రంగా వేధిస్తున్నారని, చిన్న విమర్శ చేసినా, ప్రశ్నించినా అక్రమ కేసులు పెట్టిస్తున్నార మండిపడ్డారు. శ్రీధర్ రెడ్డి అనే కార్యకర్తను దారుణంగా చంపేసినప్పటికీ పోలీసులు కేసు దర్యాప్తును ముమ్మరం చేయడం లేదని, కాంగ్రెస్ నాయకులు హంతకులకు కొమ్ముకాస్తున్నారని ధ్వజమెత్తారు. మా మీటింగు కోసం ఫ్లెక్సీలు కడితే పరమేశ్వర్ అనే కార్యకర్తపై మంత్రి జూపల్లి దాడి చేయించారు.

మిగతా 8లో..

## ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో

# టెన్షన్.. టెన్షన్..



- జాడను గుర్తించిన గ్రౌండ్ ప్రోబింగ్ రాడార్ యాంటీనా
- బురదలో ఐదు మెత్తటి పదార్థాలను గుర్తించినట్లు సమాచారం అవి మనిషి జాడలా..?
- ఏదైనా మెత్తటి వస్తువులా..? కదలికలు లేనట్లు గుర్తింపు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో టెన్షన్ టెన్షన్ నెలకొంది. శుక్రవారం మధ్యాహ్నం నేషనల్ జియోగ్రాఫికల్ సర్వే బృందం గ్రౌండ్ ప్రోబింగ్ రాడార్ యాంటీనా సహాయంతో టన్నెల్‌లో చిక్కుకున్న వారిని గుర్తించడానికి వెళ్లింది. జియోగ్రాఫికల్ సర్వే బృందానికి రాడార్ ద్వారా అందిన సిగ్నల్స్ సర్వత్రా ఆందోళనకు గురిచేస్తున్నది. సొరంగంలో చిక్కుకున్న ప్రాంతానికి చేరుకుని రాడార్ తో పరిశీలించిన బృందానికి ఆసక్తికరమైన సిగ్నల్స్ అందినట్లు సమాచారం. 5 వేర్వేరుచోట్ల మెత్తటి వస్తువులు ఉన్నట్లు ఆ సిగ్నల్స్ ద్వారా తెలుసుకున్నట్లు సమాచారం. మొత్తం 8 మంది సొరంగంలో చిక్కుకోగా కేవలం 5 చోట్ల మాత్రమే మెత్తటి వస్తువులను గుర్తించడాన్ని బట్టి చూస్తే పలు అనుమానాలకు తావిస్తోంది. ఐదుగురు కార్మికులు కన్వేయర్ బెల్టులో మట్టిని ఎత్తిపోసే పనిలో ఉండగా మరో ముగ్గురు టిబిఎం ఆపరేటర్లు కావడంతో మిగతా ముగ్గురు టిబిఎంలో చిక్కుకుని ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ రాడార్‌కు అందిన సిగ్నల్ ఆధారంగా మనిసి కదలికలను కూడా గుర్తించే అవకాశాలు ఉంటాయి. ఒకవేళ కదలికలు లేకపోతే వారు మట్టిలో చిక్కుకుని ఉండవచ్చనే అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ సిగ్నల్స్‌ను గుర్తించి యంత్రాంగం ఈ అంశాన్ని గోప్యంగా ఉంచి రెస్క్యూను ముమ్మరం చేసి ర్యాట్ హెూల్ మైనర్స్‌ను రంగంలో దింపి సొరంగంలో చిక్కుకున్న వారిని బయటకు తీసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏదేమైనా క్షణం క్షణం ఉత్కంఠకు దారితీస్తోంది.

తప్పుడు అంశాలను ప్రసారం చేయవద్దు : కలెక్టర్ బాదావత్ సంతోష్
ఎస్ఎల్‌బిసి దుర్ఘటన నేపథ్యంలో సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను కలెక్టర్ బాదావత్ సంతోష్ ఖండించారు. తప్పుడు వార్తలను సోషల్ మీడియాలో కానీ పత్రికలు, ఛానల్లో కానీ ప్రసారం చేయవద్దని సూచించారు. సహాయక బృందాలు సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడడానికి అహర్నిశలు కృషి చేస్తున్నాయని తెలిపారు. సొరంగంలో ఐదుగురు మృతదేహాలను గుర్తించినట్లు వస్తున్న తప్పుడు వదంతులను నమ్మవద్దని సూచించారు.

మిగతా 8లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
01-03-2025


## మాయలు మంత్రాలు ఏమీ లేవు అంత సైన్స్ మహిమ

### జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా మెజీషియన్ సంతోష్

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్




జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకంపేట,రాజన్న సిరిసిల్ల జిల్లాలో మాయలు, మంత్రాలు అనేటివి ఏమీ లేవు ఇదంతా సైన్స్ మహిమ అని విద్యార్థులకు వివరించిన మెజీషియన్ సంతోష్. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.. విద్యార్థులు,శాస్త్ర పరిశోధనల పట్ల ఆసక్తి కనిపరిచేలా ప్రోత్సహించాలని, కొత్త కొత్త ఆవిష్కరణలు రావడానికి పునాది వేయాలని సూచించారు. ప్రపంచంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం లేకుండా మానవ జీవితాన్ని ఊహించలేమని ప్రపంచాన్ని శాసిస్తూ, నడిపించే శక్తిగా సైన్స్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సైన్స్ పై విద్యార్థులకు వివరించి అనంతరం మ్యాజిక్ తో విద్యార్థులను అలరించారు.

## మేరు సంఘ సమస్యలను అసెంబ్లీలో ప్రశ్నిస్తా

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

### ఘనంగా మేరు టైలర్స్ డే సెలబ్రేషన్స్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సమాజంలో ప్రధాన కులవృత్తిలో ఒకటైన మేరు సంఘ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. జాతీయ టైలర్స్ డే సందర్భంగా నిజామాబాద్ నగరంలోని దుబ్బ ప్రాంతంలో గల ఆదర్శనగర్ మేరు (టైలర్స్) అసోసియేషన్ ఆధ్వర్యంలో మేరు సంఘంలో నిర్వహించిన టైలర్స్ డే కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సాహించే విదంగా విశ్వకర్మ యోజన పథకం తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పథకం ధ్వరా కుల వృత్తులు చేసుకునేవారికి చేయూతగా పని నైపుణ్యాన్ని పెంపొందించే శిక్షణ తరగలు, శిక్షణ సమయంలో 500 ఉపకారవేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. పనిముట్లు ఇతర పరికరాలకు ఎటువంటి పూచి కత్తు లేకుండా 2 లక్షల వరకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. టైలర్స్ పని చేసుకునే మేరు కులస్థులు ఎన్నో సమస్యలతో సతమతం అవుతున్నారని, వారి న్యాయపరమైన డిమాండ్లను అసెంబ్లీలో లేవనేత్తుతానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా మీరు సంఘం ఆధ్వర్యంలో పలు డిమాండ్లను ప్రస్తావించారు. వాటిలోని డిమాండ్ ఈ విధంగా ఉన్నాయి. మేరు కులావృత్తులు చేసుకునే వారికీ ఉచిత కరెంటు ఇవ్వాలని, మేరు కుల కార్పొరేషన్ ఏర్పాటుకు పరిమితం కాకుండా మేరు కుల సంఘం అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలనీ, మేరు కుల వృత్తులు చేసుకునే వారికీ ప్రభుత్వం చొరవ తీసుకోని 5 లక్షల ఇన్సూరెన్స్ కూడా ఇవ్వాలని, 50 ఏళ్ల పై బడిన మేరు సోదరులకు పెన్షన్ సదుపాయం కూడా కల్పించాలని, బట్టలు కుట్టే దర్జీ సోదరి, సోదరిమనులకు కుట్టు మిషన్లు ఉచితంగా అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వాలు చేపట్టి కుల వృత్తులు చేసుకునే వారికీ చేయూతనివ్వాలని పలు డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మీరు సంఘమా ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ప్రతిపాదించారు. అనంతరం అంతర్జాతీయ టైలర్స్ డే సందర్భంగా కుల వృత్తి చేసుకునే వారికీ ధన్ పాల్ లక్ష్మి బాయ్, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5 కుట్టు మిషన్లు ఉచితంగా ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మేరు టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దీకొండ గంగదాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యేను మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొట్టూరు గురు ప్రసాద్, కోశాధికారి కొట్టూరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొట్టూరు సురేష్, పుట్టకోట పాండు, గట్ల శ్రీనివాస్, తెంబూరువార్ బాలాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగ కిషన్, జిల్లా మీరు సంఘం అధ్యక్షుడు సోమా హనుమంతరావు, నగర అధ్యక్షుడు దశరథమ్, స్థానిక కార్పొరేటర్ గడుగు రోహిత్, ఎర్రం సుదీర్, మేరు టైలర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సింగు శ్రీనివాస్, మాడిశెట్టి లక్ష్మణ్, వెన్ను రవి మోహన్, కార్యవర్గ సభ్యులు దికొండ తిరుపతి, గట్ల గణేష్, బుర్ర నర్సింగ్ రావు, దర్భుస్తు శ్యామ్, కొట్టూరు సాయన్న, దీకొండ శ్రీధర్, కొట్టురు గంగాధర్, ముఖ్య సలహాదారులు కొట్టూరు అంజయ్య, దీకొండ లక్ష్మణ్, వెన్ను దేవానంద్, మేరు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచం టైలర్స్ డే



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

ప్రపంచ టైలర్స్ డే పురస్కరించుకొని గాంధారి మండల కేంద్రంలో మేరు సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యులు అందరూ కలిసి కుల దైవమైన శ్రీ శ్రీ శ్రీ శంకర్ దాస్మయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరంపగాంధారి తాసిల్దార్ సతీష్ రెడ్డికి మేరు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని కులస్తుల్లో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అర్హులైన వారికి నిజ మంజూరు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో నారాయణ రాజు, సాయిబాబా, నర్సింలు, మోహన్, అరుణ్, రామ్మోహన్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ప్రతిభను వెలికి తీసే ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తాయి

### జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ



దివ్యాంగులు నిస్సహాయులని విస్మరించకుండా వారికి సరైన మార్గంలో మెలకువలను నేర్పిస్తూ వారిలోని ప్రతిభను వెలికి తీస్తే ఊహించని రీతిలో సత్ఫలితాలు సాధించవచ్చని నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్య జీవన శైలిలో సైన్సు చాలా ముఖ్యమైందని, విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకున్నప్పుడే సైన్స్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. ప్రతి నిమిషం గడవడం అంటే కేవలం సైన్స్ తో ముడిపడి ఉంటుందని తెలిపారు. విద్యార్థి దశ నుంచి సైన్స్ పట్ల పరిశోధనలు చేసినప్పుడు వారి మెదడులో శాస్త్రీయ దృక్పథం అలవాడుతుందని చెప్పారు. ఎప్పుడైతే శాస్త్రీయ దృక్పథం పిల్లల్లో అలవాటుతుందో వారికి తెలియకుండానే వారి ఆలోచన విధానం, దృష్టి ఎప్పుడు శాస్త్రీయ దృక్పథం వైపు అలాగే వారికి మేధాశక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ మేధో శక్తి ద్వారా విద్యార్థుల నడవడిక, చదువుతోపాటు శాస్త్రీయ పరిజ్ఞానం, క్రీడల వైపు మరలుతుందన్నారు. పిల్లలు కూడా ఎలాంటి చెడు అలవాట్లవైపు మొగ్గుచూపి ఆస్కారం ఉండదని తెలియజేశారు. స్నేహ సొసైటీ అందుల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ప్రదర్శించిన సోలార్ విద్యుత్ ప్రయోగం, జల విద్యుత్ ప్రయోగం, మానవ శ్వాస వ్యవస్థ, ఇతర సైన్స్ ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించి వారి ప్రతిభను ప్రశంసించారు. అంద విద్యార్థులను ఇంతటి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్న స్నేహ సొసైటీ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఇందులో భాగంగా రిటైర్డ్ హెడ్మాస్టర్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యుడు నర్రా రామారావు సైన్స్ విశిష్టతను, సైన్స్ ద్వారా ప్రయోజనాలను, సాధారణంగా మన నిజ జీవితంలో మనం వినియోగించే పరికరాల ను కనుగొన్న విధివిధానాలపై క్షుణ్ణంగా వివరించారు. అంతేకాకుండా సైన్స్ శాస్త్రజ్ఞులను మహానుభావులను గేయ రూపంలో పాడి వినిపించారు. అదేవిధంగా జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్ ఈ సైన్స్ డే ప్రత్యేకతను వివరించారు. అంతేకాకుండా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత విజయానందరావు సైన్స్ కు సంబంధించిన పలు అంశాలను ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. అనంతరం స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా హాజరైన వారిని శాలువాతో సత్కరించి జ్ఞాపికలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ, జిల్లా ఇన్చార్జి సంక్షేమ అధికారిని సౌందర్య, స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో సైన్స్ డే

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి, మర్కల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని సైన్స్ విభాగాల పర్యవేక్షణలో విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ పోస్టర్ ప్రజంటేషన్ ను చేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా.సి. శోభారాణి మట్లడుతూ.. విద్యార్థులు నిత్య జీవితంతో సైన్స్ ను అనుసంధానించుకోవాలనీ, కనీస వసతుల మధ్య ఉన్నత ఆవిష్కరణ లను చేసిన నోబెల్ బహుమతి గ్రహీత సి వి రామన్ జీవితం అందరికీ ఆదర్శం అన్నారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ సి హెచ్ మీన, డా. డి శ్రావణి, కల్చరల్ కో ఆర్డినేటర్ పి. సింధూర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు



టైమ్స్ ఆఫ్ వార్త - పిట్లం

ప్రస్తుతం రోజురోజుకు సీసీ కెమెరాలు అవసరం పెరుగుతుందని మండల ఎస్సై రాజు అన్నారు. గ్రామాల్లో నేరాల నియంత్రణకు,ప్రజలకు భద్రత కలిగించేందుకు సీసీ కెమెరాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయి అని అన్నారు.ఇవి ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో నేరాల నియంత్రణ గణనీయంగా తగ్గింది అని అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని మద్దెల చెరువు గ్రామంలో గ్రామస్థుల సహకారంతో 8సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అలాగే ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

## లయన్స్ క్లబ్ సభ్యులు యువతి పెళ్లికి ఆర్థిక సాయం

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం



పిట్లం మండలంలోని చిన్న గౌరారం గ్రామానికి చెందిన రాజేశ్వరి తల్లిదండ్రుల మృతితో ఆమె అనాధగా మారింది యువతి పెళ్లికి ఆర్థిక సాయం కోరగా పిట్లం లయన్స్ క్లబ్ సభ్యులు ఆర్థిక సాయం చేసి ఉదారతను చాటుకున్నారు మార్చ్ 6 తేదీ న ఆమె పెళ్లి ఉండడంతో పెళ్లి ఖర్చుల నిమిత్తం 20 వేల ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు సంజీవ్ రెడ్డి, రాజు ,రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్‌కు సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూరు

తెలంగాణ విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ డాక్టర్ మామిడాల ప్రవీణ్ కుమార్ ను శుక్రవారం ఆర్టీఐ జిల్లా ప్రతినిధి గంగల రవీందర్ ఘనంగా సన్మానించారు. డిచ్ పల్లిలోని యూనివర్సిటీకి వెళ్లి, కొత్త ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్‌కుమార్‌ను శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో దుబాషి స్వామి, పి జ్ఞాన ప్రకాష్ రెడ్డి, కర్రోల రాజు, ప్రణతి, శుభ శ్రీ, స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ సహాజం.. మండల విద్యాధికారి

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం



మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 30 సంవత్సరాలుగా అటెండర్ గా పనిచేస్తూ విశేష సేవలు అందించిన గోరేమియా పదవి విరమణ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దేవిసింగ్, ప్రధానోపా ధ్యాయుడు గణేష్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం అని అన్నారు. అనంతరం దంపతులను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో సైన్స్ సందడి

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండల కేంద్రం లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సైన్స్ ఉత్సాహంతో వెలిగిపోయింది. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తమ సృజనాత్మకతకు పదునుపెట్టి అబ్బురపరిచే సైన్స్ ప్రదర్శనలు ఏర్పాటుచేశారు. ప్రధానో పాధ్యాయురాలు శిల్ప మాట్లాడుతూ, విద్యార్థుల్లోని శాస్త్రీయ దృక్పథాన్ని వెలికితీయడానికి, సి.వి. రామన్ గారి 'రామన్ ఎఫెక్ట్' ప్రాముఖ్యతను తెలియజేయడానికి ఈ వేడుకను నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు రూపొందించిన సైన్స్ నమూనాలు, ప్రయోగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలో కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. సైన్స్ పై విద్యార్థులకు ఉన్న ఆసక్తిని చూసి ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా శ్రీ సాయి ప్రసన్న వార్షికోత్సవం...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక బాధ్యత కూడా నేర్పించాలని సినీ నటుడు మానం కోటేశ్వరరావు, ట్రస్మా రాష్ట్ర ఆద్యక్షులు సామ నర్సారెడ్డి లు అన్నారు.బోధన్ పట్టణ కేంద్రంలోని శ్రీ సాయి ప్రసన్న పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిలుగా హాజర్యప్రసంగించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతోపాటు సమాజంపై సాంఘిక బాధ్యత కలిగుండేలా తయారుచేయాలని తెలిపారు. ప్రస్తుత తరుణంలో పిల్లలకు ప్రతి విషయం టీవీ ఫోన్లు ఐపాడ్లు ఇచ్చి నేర్పించడంతో పిల్లలకు ఏకాగ్రత లోపిస్తుందని అన్నారు. ప్రతి విషయము తెలుసుకోవాలన్న సాంఘిక మాధ్యమాలపై ఆధారపడవలసి వస్తుందని గుర్తుంచుకునే జ్ఞాపక శక్తి తగ్గుతుంది అన్నారు. పిల్లలకు ఓపికగా ప్రతి విషయాన్ని వినడం నేర్పించాలని దీంతో ఏకాగ్రత పెరిగి ప్రతి విషయంపై నాలెడ్జ్ నిర్మాణం అవుతుందని అన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులు ఉదయం సరైన సమయానికి లేపే అలవాటు నేర్పాలని దాంతోనే సరైన క్రమశిక్షణ అలవాటు పడుతుందని అన్నారు. విద్యార్థులకు మంచి ఆహారం అందించడం కూడా మంచి ఆరోగ్యానికి ఏకాగ్రతకు సహకరిస్తుందని దాంతో మెరుగైన విద్యార్థులను తయారు చేయవచ్చు అని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జయప్రకాష్, స్థానిక మాజీ కౌన్సిలర్ శరత్ రెడ్డి,ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్,ట్రస్మా సభ్యులు శ్రీనివాస్ ,హరికృష్ణ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ పిట్ల సత్యం,శ్రీకాంత్ గౌడ్,ఇమ్రాన్, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు ,సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (01-03-2025)MADK_times of varha main (13-2).qxd 3/1/2025 6:11 AM Page 3

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

శనివారం,
01-03-2025


## ఇంటర్ పరీక్షలకు 36, 222 మంది విద్యార్థులు, 57 పరీక్ష కేంద్రాలు

### వివరాలు వెల్లడించిన జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



ఈనెల 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ వార్షిక పరీక్షలకు జిల్లాలో మొత్తం 36,222 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, వీరి కోసం మొత్తం 57 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. జిల్లాలో మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 15,053కాగా, ఒకేషనల్ విద్యార్థులు 2,736 మొదటి సంవత్సరం మొత్తం 17,789 విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. రెండవ సంవత్సరం జనరల్ రెగ్యులర్ 13,944 మంది విద్యార్థులు, ప్రైవేటు (సప్లిమెంటరీ) 2,128 మంది విద్యార్థులు, ఒకేషనల్ రెండవ సంవత్సరం రెగ్యులర్ 2,042 మంది విద్యార్థులు, ప్రైవేటు 319 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలియజేశారు. జిల్లాలో 16 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, రెండు ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు, రెండు సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు, 7 మోడల్ జూనియర్ కళాశాలలు, రెండు మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు, ఒక బీసీ వెల్ఫేర్ జూనియర్ కళాశాల, 26 ప్రైవేటు జూనియర్ కళాశాలలు, ఒక ప్రభుత్వ హై స్కూల్ ను పరీక్ష కేంద్రాలుగా కేటాయించామని జిల్లా ఇంటర్ విద్యాధికారి తెలియజేశారు.

### సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు..

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పరీక్షల నిర్వహణకు జిల్లాలోని 57 పరీక్ష కేంద్రాలను ఎప్పటికప్పుడు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ కన్వీనర్ గా తాను, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 8 మంది సిటింగ్ స్కాడ్ లు, ఒక హైపవర్ కమిటీ, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు ముగ్గురు తనిఖీలు చేస్తూ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఎలాంటి చీటీలు తీసుకొచ్చిన మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు అవుతాయని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బాగా చదువుకొని పరీక్షలకు హాజరుకావాలని జిల్లా ఇంటర్ విద్యార్థి తిరుమలపూడి రవికుమార్ సూచించారు. జిల్లా పోలీసు యంతాంగం, రెవెన్యూ యంత్రాంగం, పోస్ట్ ఆఫీస్, విద్యుత్ శాఖ , వైద్య ఆరోగ్య శాఖ, ఆర్టీసీ అధికారుల సమన్వయంతో ఈ పరీక్షల నిర్వహణను సజావుగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులను నడిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు కృషి చేస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రంలో ఆశా వర్కర్ లు, ఏఎన్ఎంల ఆధ్వర్యంలో ఆరోగ్య సేవలు అందించడానికి ఏర్పాట్లు పూర్తి చేస్తారని తెలియజేశారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు పరీక్షా కేంద్రాల ను శుభ్రం చేయించడంతో పాటు మంచినీటి వసతులు కల్పించేందుకు ఏర్పాటు చేశారన్నారు. జిల్లా పోస్ట్ విభాగం, విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో అవసరమైన సేవలను వినియోగించుకుంటున్నామని వివరించారు .

## కపిల మహిళా సొసైటీలో టైలర్స్ డే సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ లో గల కపిల మహిళా సొసైటీ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. సొసైటీ అధ్యక్షురాలు టి. గోపిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా టైలరింగ్ శిక్షణ ఇస్తూ ఎంతోమందికి ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఈ టైలర్ వృత్తి ఎంతో దోహద పడిందన్నారు. ఈ శిక్షణను స్వచ్ఛందంగా ఇస్తూ ఆసక్తి గల వారిని ఈ టైలరింగ్ వృత్తిలో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ వృత్తిలో ఎంతోమంది ఉపాధి పొందుతూ ఉండడం చాలా సంతోషంగా ఉందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం శిక్షణ పొందిన వారంతా కలిసి గోపికను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళలు కళావతి, స్వాతి, శ్వేత, నాగమణి, రాధా, ప్రవళిక, సందీప, మేఘన, సుమ, చంద్రిక, మానస, సారిక, సుష్మా, రజిత శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో కలెక్టర్ రాత్రి బస

### ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్యనే ప్రధాన మార్గం



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని సిద్ధ రామేశ్వర నగర్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమగురుకుల పాఠశాల కళాశాలలో కలెక్టర్ శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బస చేశారు. విద్యార్థులకు భోజన వసతి సదుపాయాలు, విద్య బోధన, రోజువారి దినచర్య మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్ లో ఉన్న విద్యార్థుల తరగతి గదికి కలెక్టర్ వారితో భేటీ అయి పదవ తరగతి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. కిచెన్, రూమ్ డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన వంట సరుకులను నాణ్యత పరిమాణాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేసి విద్యార్థులతో పాఠశాల గదిలో బస చేశారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఉపాధ్యాయులు, అధికారులు ఉన్నారు.

## ఇరిగేషన్ శాఖ అధికారులను బంధించిన రైతులు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



సాలుర మండలం లోని సాలురా క్యాంప్ లో రైతులు సాగునీటి సరఫరా పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నీటిపారుదల శాఖ అధికారులను గదిలో బంధించారు.నిజాంసాగర్ 28 /14 డిస్ట్రిబ్యూషన్ కాలువ ద్వారా నీరు అందడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి పంట ఎండిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిజాం సాగర్ ప్రాజెక్టు ద్వారా పది రోజులకు ఒక తడి చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు. నీటిని విడుదల చేసి వారం గడిచినప్పటికి పూర్తి స్థాయిలో ఆయకట్టుకు నీరు అందక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గ్రామానికి వచ్చిన నీటిపారుదల శాఖ అధికారులను గ్రామ పంచాయితీ కార్యాలయంలో రైతులు బంధించారు. వెంటనే నీటిని విడుదల చేయాలని కోరారు. పోలీసులు రైతులను సముదాయించి నీటిపారుదల శాఖ అధికారులను విడిపించారు.

## మేరు సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ టైలర్స్ డే

టైమ్స్ ఆఫ్ వార్త- పిట్లం



మండల కేంద్రంలో శుక్రవారం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావ్ ను మండల మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందచేసారు.ఈ సందర్భంగా మేరు సంఘం అధ్యక్షుడు కోవూరి శివకుమార్ మాట్లాడుతూ మేరు కులస్థుల న్యాయమైన సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని అన్నారు.మేరు కులస్తులను బీసి డి నుండి బిసి ఎ జాబితాలోకి మార్చాలని అన్నారు.అనంతరం స్థానిక తహసీల్దార్ వేణుగోపాల్ కు వినతి పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్,కోశాధికారి ఎన్నవార్ రమేష్,మేరు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మాక్లూర్ పీ.హెచ్.సీ ని ఆకస్మిక తనిఖీ

### గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల సందర్శించిన కలెక్టర్

.టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్





మండల కేంద్రమైన మాక్లూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలియాతండాలో కొనసాగుతున్న గిరిజన సంక్షేమ బాలికల మినీ గురుకుల పాఠశాలను సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించి పీ.హెచ్.సీ నిర్వహణ తీరును గమనించారు. అన్ని రకాల ఔషధాలు సరఫరా అవుతున్నాయా అని ఆరా తీశారు. రక్తపోటు, దయాబెటిక్ పరీక్షలు ప్రతి రోజు సగటున ఎంత మందికి నిర్వహిస్తున్నారు, రాపిడ్ టెస్ట్ కిట్లు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వాక్సినేషన్ రూంను సందర్శించి శీతలీకరణ ఉంచిన వాక్సిన్ లను, స్టోర్ రూంలో మందుల గడువు తేదీలను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. కనీసం రెండు రోజులకు ఒకసారి అయినా ఆసుపత్రి పరిసరాలు శుభ్రం చేసేలా సిబ్బందిని కేటాయించాలని స్థానిక ఎంపీఓ ను ఆదేశించారు. స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను, సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఎలియాతండాలో గిరిజన సంక్షేమ బాలికల మినీ గురుకులాన్ని సందర్శించి, విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించారు. కొత్త బియ్యం కేటాయించడం వల్ల అన్నం కాస్తంత మెత్తగా అవుతోందని నిర్వాహకులు తెలుపగా, గురుకులానికి కేటాయించిన బియ్యం నాణ్యతను కలెక్టర్ తనిఖీ చేశారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి నాణ్యమైన సన్నబియ్యం కేటాయించాలని ఆదేశించారు. స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన ఆహార పదార్థాలు కూరగాయలు, వంట నూనె ప్యాకెట్లు, పసుపు, కారంపొడి ప్యాకెట్లను, ఇతర సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. నాణ్యతతో కూడిన పౌష్టిక ఆహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట మాక్లూర్ డిప్యూటీ తహసీల్దార్ పద్మలత, గురుకుల పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ విద్యారాణి తదితరులున్నారు.

## ఆకట్టుకున్న అంధ విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు

### శభాష్.. అని ప్రశంసించిన డీఈవో అశోక్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





స్నేహ సొసైటీ అంధ విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రదర్శనలు వీక్షించిన జిల్లా విద్యాశాఖ అధికారి వారి ప్రతిభ నైపుణ్యతలకు ఆశ్చర్యచకితులయ్యారు. జాతీయ సైన్స్ డే సందర్భంగా స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి డిఇఓ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఈ అంధ విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించారు. అంధులైనప్పటికీ సైన్స్ పరిజ్ఞానం, వాక్చాతుర్యం, వివరణ విధానం విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో భాగంగా అంధ విద్యార్థుల జల విద్యుత్ ఉత్పాదన, ఉత్పాతనం పద్ధతి ద్వారా మిశ్రమాలను వేరు చేయడం, సూర్య శక్తిని ఉపయోగించి విద్యుత్ తయారు చేయడం వంటి ప్రధానమైన మూడు అంశాల ప్రాజెక్టులు డి ఈ ఓ తో పాటు సందర్శకులకు వివరించిన విధానంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అంధులైన వికలాంగులను శాస్త్రీయ పరిజ్ఞానంతో విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు స్నేహ సొసైటీ ఒక ప్రధాన వేదికగా నిలుస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. స్నేహ సొసైటీ లాంటి సంస్థలు దివ్యాంగులను ప్రయోజకులుగా తీర్చిదిద్దడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా స్నేహ సొసైటీ నిర్వాహకులైన సెక్రటరీ డాక్టర్ సూరి సిద్ధయ్య, ప్రిన్సిపల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

## నారాయణ స్కూల్లో అకాడమిక్ ఫెయిర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్మూర్ లోని నారాయణ పాఠశాలలో అకాడమిక్ ఫెయిర్ ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఈ టెక్నో వరకు నర్సరీ విద్యార్థుల నుంచి 9వ తరగతి విద్యార్థులు వరకు వారు తయారుచేసిన అద్భుతమైన ఆవిష్కరణతో ఆకట్టుకున్నారు. ఇటువంటి ప్రదర్శనల ద్వారా విద్యార్థులను సాంకేతిక సృజనాత్మక విషయాల్లో ప్రోత్సహించడంలో నారాయణ విద్యాసంస్థ ముందు వరుసలో ఉంటుందని ఏజీఎం శివాజీ పాటిల్ అన్నారు. ఇందులో భాగంగా అద్భుతమైన ప్రదర్శనలు చేపట్టిన విద్యార్థులను జిఎం గోపాల్ రెడ్డి, డీజీఎం రమణారెడ్డి, కోఆర్డినేటర్ నరేష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రజనీకుమారి, అజీమా, కల్పన, సందీప్, శైలజ, స్రవంతి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు ఆర్థిక అక్షరాస్యత ఎంతో అవసరం

### అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్





మహిళలకు ఆర్థిక అక్షరాస్యత ఎంతో అవసరమని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచిం చారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా పొదుపు చేసే మహిళా సాధిస్తుంది ఘనత' అనే అంశం పై లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.., మహిళలు డబ్బులను పొదుపు చేసుకోవడానికి బడ్జెట్ను రూపొందించుకోవాలని, అనవసరమైన ఖర్చులను తగ్గించి, వ్యాపార లావాదేవీల ద్వారా లాభాలు ఆర్జించడమే కాకుండా, ఆర్థికపరమైన నిర్వహణ అంశాల గురించి కూడా అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. వేతనాలు పొందేవారు, వ్యాపారాలు చేసేవారు, గృహిణులు సురక్షితమైన పొదుపు మార్గాలను ఎంచుకొని భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు పొదుపు చేసుకోవాలని హితవు పలికారు. ప్రైవేట్ సంస్థలు, వ్యక్తుల నుంచి వివిధ అవసరాల కోసం రుణాలు తీసుకుంటే అధిక వడ్డీలు చెల్లించాల్సి వస్తుందని, తద్వారా ఆర్థికంగా నష్టం కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న తోడ్పాటును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక అక్షరాస్యతను పాటించడం ద్వారా ఆర్థిక పురోగతి సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించేందుకు ముద్రించిన గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ సాయాగౌడ్, లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (01-03-2025)MADK_times of varha main (13-2).qxd 3/1/2025 6:11 AM Page 4



# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## సెల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దు
## పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు
## వీ.సీ ద్వారా కలెక్టర్లు, ఎస్పీలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ వార్షిక పరీక్షల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో సీ.ఎస్ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ఎలాంటి పొరపాట్లకు, కాపీయింగ్ కు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్షలను నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను అనుమతించకూడదని, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్ లతో పాటు కేంద్రాలను తనిఖీ చేసేందుకు వెళ్లే అధికారులు సైతం సెల్ ఫోన్ లు తీసుకెళ్లకూడదని ఆదేశించారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తరువాతనే లోనికి అనుమతించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని అన్నారు.

### పరీక్షల నిర్వహణపై అధికారులకు కలెక్టర్ సూచనలు...

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులకు కీలక సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు తీసుకురావడం మొదలుకుని, పరీక్షలు ముగిసిన మీదట ఆన్సర్ షీట్లను నిర్ణీత పాయింట్ కు తరలించేంతవరకు ఎంతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి కేంద్రంలోనూ పరీక్షల నిర్వహణ తీరును చీఫ్ సూపరింటెండెంట్ లు నిశితంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఏఎన్ఎం లు,



ఆశా వర్కర్ లతో పాటు ఏ ఒక్కరు కూడా పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు తీసుకెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు ప్రారంభం కావడానికి ముందే కేంద్రాలను సందర్శించి తాగునీటి వసతి, సరిపడా ఫర్నీచర్, టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేవా అన్నది పరిశీలించాలని తహశీల్దార్లకు సూచించారు. పరీక్షా సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో ఎస్.ఈ రవీందర్ కు సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని అన్నారు. విద్యార్థులు సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, వార్షిక పరీక్షలకు సంబంధించి వారికి ఏవైనా సమస్యలు, సందేహాలు ఉంటే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డీఐఈఓ ను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అదనపు డీసీపీ బస్వారెడ్డి, డీఐఈఓ టి. రవికుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇంచార్జ్ జిల్లా రిజిస్ట్రార్ రమేష్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఈఓ అశోక్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, ట్రాన్స్కో ఎస్.ఈ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ కార్మికులకు పెరిగిన పెన్షన్ వెంటనే చెల్లించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణిలో పనిచేస్తూ 11వ వేజ్ బోర్డ్ కాలపరిమితిలో రిటైర్డ్ అయిన కార్మికులకు పెరిగిన పెన్షన్ ను వెంటనే చెల్లించాలని సింగరేణి విశ్రాంతి కార్మిక సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య కోరారు. గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన సంఘం సమావేశంలో 11వ వేజ్ బోర్డ్ కాలపరిమితిలో రిటైర్డ్ అయిన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్ కు బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జులై 1,2021 నుండి మే 31, 2023 వరకు 11వ వేజ్ బోర్డు కాల పరిమితిలో రిటైర్డ్ అయిన విశ్రాంత కార్మికులకు పెన్షన్ ను సవరించి, అమలు చేయాలని కోరారు. అదేవిధంగా 11వ వేజ్ బోర్డ్ లో రిటైర్డ్ అయిన విశ్రాంత కార్మికులకు 44 నెలల పెరిగిన పెన్షన్, ఏరియర్స్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలను ను వెంటనే అందజేయాలన్నారు. రిటైర్మెంట్ కార్మికులకు రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలను వెంటనే ఇవ్వాలని, వితంతువు పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని, సింగరేణిలో మారుపేర్లను వెంటనే సరి చేయాలని, సిపిఎంఆర్ఎస్ మెడికల్ కార్డుకు సంబంధించిన భార్యాభర్తలకు అధికారులకు మాదిరిగానే 25 లక్షల వరకు వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. స్వంత గృహాలు లేని విశ్రాంత కార్మికులకు 200 గజాల స్థలాన్ని కేటాయించాలని, అర్హులైన విశ్రాంత కార్మికులకు తెల్ల రేషన్ కార్డులను ఇవ్వాలని కోరారు. వెంటనే పెరిగిన పెన్షన్ అమలు పరిచి, విశ్రాంత కార్మికులకు రావలసిన 44 నెలల పెరిగిన పెన్షన్ ఏరియర్స్ ను వెంటనే చెల్లించాలన్నారు. 11వ వేజ్ బోర్డులో దిగిపోయిన ఒక్కొక్క కార్మికునికి ప్రతినెల 3 వేల నుండి 6000 పై చిలుకు వరకు పెన్షన్ పెరగడమే కాకుండా 44



నెలల ఏరియర్స్ లక్ష పైచిలుకు కార్మికులకు చెల్లించినట్లయితే లక్ష పై చిలుకు నుండి రెండు లక్షలకు పైగా ఏరియర్స్ వచ్చే అవకాశం ఉందని వివరించారు. 11వ వేతన ఒప్పందంలో బేసిక్ పై పెరిగిన పెన్షన్ ను అమలుపరిచే విధంగా వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వగలరని కోరారు. జూలై 2021 నుండి సకాలంలో పెరిగిన పెన్షన్ అమలు చేయకపోవడం వలన దాదాపు 3000 పైచిలుకు మంది విశ్రాంత కార్మికులు 11వ వేజ్ బోర్డు కాలములో పెరిగిన జీతానికి అనుగుణంగా పెన్షన్ పెరగక పోవడం వలన విశ్రాంత కార్మిక కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. ఈ సంఘం ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని, కార్యదర్శి అడిచర్ల రాజేశం, ఆర్గనైజింగ్ కార్యదర్శి కాటం లక్ష్మణ్, నాయకులు కార్యవర్గ సభ్యులు బి లక్ష్మీనారాయణ గౌడ్, నారాయణరావు, అంకం చంద్రయ్య ,పి రామ్ రెడ్డి ,ఎం రాజయ్య రామస్వామి లు పాల్గొన్నారు.

# విజ్ఞానంతో సమాజానికి ప్రగతి బాటలు

## సిర్పూర్ జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం సత్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



విజ్ఞానం వికసించే మానవ మేధస్సుకి దారి చూపుతుందని, వికసించిన విజ్ఞానమే సమాజానికి ప్రగతి బాట వేస్తుందని సిర్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. సత్య నారాయణ అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ డే సందర్భంగా సిర్పూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిషన్ జరిగింది. ఈ సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించి విద్యార్థులు తయారుచేసిన వివిధ సైన్స్ ఎగ్జిబిషన్ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పరిశీలించి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ పాఠాలలో ఉన్న సైన్స్ విషయాలను ప్రదర్శనల ద్వారా విద్యార్థులు అందుకోవడం చాలా మంచి విషయమని, విద్యార్థులు ఈ విధంగా సైన్స్ ను తమ అనుభవంలోకి తెచ్చుకుంటే జీవితకాలం ఆ విషయాలు గుర్తు ఉంటాయని, ఇంత మంచి సైన్స్ ప్రదర్శన ఏర్పాటు చేసిన సైన్సు ఉపాధ్యాయులు టి. మోహన్, జి. వందన లను అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన దాదాపు 30 ఎగ్జిబిట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచినాయి. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమణి, అనూరాధ, వసంత, లాటికర్ రాము, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్యామల, గాయత్రి, నీలేశ్, అక్బర్ బాషా, డాక్టర్ హజారే శ్రీనివాస్, డాక్టర్ కాసర్ల నరేష్ రావు, లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓల జిల్లా సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

## అధ్యక్ష కార్యదర్శులు సంతోష్, శ్రీనివాసరావు,కోశాధికారిగా రామ్ నారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా ఎంపీడీవోల సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటయింది. జిల్లా పరిషత్ సీఈవో, ఎన్నికల అధికారి సాయ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం నిజామాబాద్ జిల్లా 2025 - 2027 రెండు సంవత్సరాల పదవీకాలం కోసం కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు.ఎంపీడీఓ ల సంఘం జిల్లా కార్యవర్గన్ని జిల్లా లోని డి ఆర్ డి ఓ కార్యాలయంలో ఎంపిడిఓ లు సమావేశం అయి నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కార్యవర్గంలో అధ్యక్షునిగా గంగుల సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బీ. శ్రీనివాస రావు,కోశాధికారిగా రాం నారాయణ,ఉపాధ్యక్షులుగా నీలవతి, బీ. రాములు నాయక్, జాయింట్ సెక్రటరీ గా జి. వెంకటేశ్వర్లు,ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏ. నాగ్ నాథ్, పబ్లిసిటీ సెక్రటరీగా సతీష్ కుమార్,ఎగ్జిక్యూటివ్ మెంబర్ లు గాఏ. బాల కిషన్, ఎన్. శంకర్, తిరుమల, రాజా శ్రీనివాస్ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# హైర్ బస్ డ్రైవర్లకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు

## ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు

టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం

ఇటీవల తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ( టి జి ఎస్ ఆర్ టి సి) విడుదల చేసిన ఔట్సోర్సింగ్ ఉద్యోగాల విషయంలో హైర్ బస్ డ్రైవర్లను తీసుకోబోమంటూ వెనక్కి పంపటాన్ని సహించేది లేదని ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు హెచ్చరించారు. అవుట్సోర్సింగ్ ఉద్యోగాల విషయంలో తమకు అన్యాయం జరుగుతుందని, తమను కూడా అవుట్సోర్సింగ్ ఉద్యోగాలకు ఎంపిక చేయాలని ఖమ్మం జిల్లాలోని హైర్ బస్సు డ్రైవర్ లందరూ హైర్ బస్సులను నిలుపుదల చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి ఖమ్మం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రామాంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. గురువారం రోజున సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం హైర్ బస్ డ్రైవర్లను పిలిపించి, అర్హత ఉన్న వాళ్ళని ఉద్యోగానికి ఎంపిక చేసి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉంచుకొని చివరకు హైర్ బస్ డ్రైవర్లకు ఔట్సోర్సింగ్ లో ఇవ్వబడుదని చెప్పటం దారుణమన్నారు. గత పది సంవత్సరాల కాలంగా ఆర్టీసీ సంస్థ లాభాల్లో నడవడానికి అద్దె బస్సు డ్రైవర్లు ఎంతగానో కృషి చేశారన్నారు. 12 సంవత్సరాలు పనిచేసిన కాలంలో చిన్న యాక్సిడెంట్ కూడా జరగకుండా బస్సును నడిపిన అనుభవజ్ఞులను తీసుకోకుండా కొత్తవారిని తీసుకోవటం వలన సంస్థకు నష్టం వాటిల్లుతుందన్నారు. పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ - 1957 ప్రకారం ఉద్యోగానికి అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవటానికి అవకాశం ఉందన్నారు. అదే చట్టంలో అర్హతలు ఉన్న వారిని వెనక్కి పంపించడం చట్ట నిత్య నేరమన్నారు. అంతేకాకుండా ఇది సహజ న్యాయ




సూత్రాలకు కూడా వ్యతిరేకమన్నారు. సమావేశ అనంతరం వీరిని కూడా అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా తీసుకోవడానికి మరొకసారి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయాలని రీజనల్ మేనేజర్ కు వినతి పత్రం అందించగా ఉద్యోగాలలో అందరికీ అవకాశం కల్పిస్తామని ఆర్ఎం చెప్పినట్లు ఆయన తెలియజేశారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హైర్ బస్ యూనియన్ అధ్యక్షులు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి డి. శ్రీకాంత్ , కార్యదర్శులు దాసరి వీరన్న, తుమ్మ వేణు ఉపాధ్యక్షులు నల్లగొండ అంజి, మహేశ్, కోశాధికారి లక్ష్మణ్, నాయకులు ముధాకర్, సైదులు, హరి ప్రసాద్, అమరేందర్ రెడ్డి, రాము, పృద్వి, చలపతి రెడ్డి, రవి , మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వర్సిటీ ఎడ్యుకేషన్ కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్‌గా ఏ. సువర్చల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ గా ఏ. సువర్చలను నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. యాదగిరిరావు నియామకపు ఉత్తర్వులు అందించారు. ప్రస్తుతం తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని సారంగాపూర్ ఎడ్యుకేషన్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (సీ) గా విధులు నిర్వహిస్తున్న సువర్చల ఆధునిక బోధనా పద్ధతులు బోధించడంలో ప్రావీణ్యం పొంది ఉన్నతాధికారుల మన్ననలు పొందినారు. ఈ సందర్భంగా సువర్చల మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో నియామకపు ఉత్తర్వులు అందించిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరిరావుకు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరికి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సాయిలుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ తెలిపారు. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ముప్పిరి మధుసూదన్ రావు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఏరియాలోని ఇల్లందు క్లబ్‌లో ఏర్పాటు చేసిన పదవి వివరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, ఏరియా ఉన్నతాధికారులతో కలిసి మధుసూదన్ రావును శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా కుటుంబంతో జీవనం సాగించాలని అభిలాషించారు.ఉద్యోగ నిర్వహణలో మందమర్రి ఏరియాకు మధుసూదన్ రావు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కార్యాలయ అన్ని విభాగాల హెచ్ఓడి లు,కార్యాలయ సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలతో శాస్త్రీయ దృక్పథం పెంపు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని పట్టణంలోని పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించగా, ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించి,విద్యార్థుల ప్రదర్శనలు తిలకించారు. ముందుగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనల వల్ల విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా సైన్స్ విభాగం ఉపాధ్యాయులు నిర్వహించిన సైన్స్ రంగోలి, క్విజ్, వ్యాసరచన పోటీలలో విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# దాట్ల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




దంతాలపల్లి మండలంలోని దాట్ల ప్రాథమిక పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కే ఆశ మాట్లాడుతూ తార్కిక ఆలోచన పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు విద్యార్థులు పరిశోధన చేయుటకు ప్రేరణ కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు చింతల సురేష్ మాట్లాడుతూ దాట్ల ప్రాథమిక పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ప్రభావాన్ని కనుగొన్నందుకు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవం జరుపుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకామని పిల్లలకు వివరించడం జరిగింది, ఇలాంటి సైన్స్ డే కార్యక్రమాలు పాఠశాలలో జరపడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని, తన చుట్టూ ఉన్న పరిసరాలను విద్యార్థులు నిశితంగా పరిశీలిస్తారని, మూఢనమ్మకాలపై అవగాహన పొందుతారని, విద్యార్థులు శాస్త్రీ ఆలోచన పెంపొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సైన్స్ కు సంబంధించిన జీర్ణ వ్యవస్థ, శ్వాస వ్యవస్థ, జల చక్రం, జంతువుల జీవన విధానం, ఆహార పిరమిడ్ కార్బన్డయాక్సైడ్ వాయువును గుర్తించడం వంటి ప్రాజెక్ట్స్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, అనిత కుమారి, కవిత ,అపర్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
01-03-2025


# జర్నలిస్టుల హక్కుల సాధనకై ఉద్యమానికి సిద్ధం కావాలి

**టీయూడబ్ల్యూజే 143 నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త- మునుగోడు (గజం శ్రవణ్)




నల్లగొండ జిల్లాలోని జర్నలిస్టుల హక్కులు ప్రయోజనాలు కాపాడేందుకు శా యశక్తులా కృషి చేస్తానని టీయూడబ్ల్యూజే 143 నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ పేర్కొన్నారు. జర్నలిస్టులకు ప్రయోజనం చేకూర్చే అక్రిడేషన్ కార్డుల విషయంలో కుట్రలు, కుయుక్తులతో కోతలు విధించేందుకు కసరత్తు జరుగుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని గుర్తు చేశారు. శుక్రవారం మునుగోడు నియోజకవర్గం టీయూడబ్ల్యూజే 143 విస్తృతస్థాయి సమావేశ గట్టుప్పల్ లోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యు డు వారి భాస్కర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు, మీడియా అకా డమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ దూరదృష్టి, విశాల హృదయంతో జర్నలిస్టుల ప్రయోజనాల దృష్ట్యా పని విభజన ఆధారంగా ఆయన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. జర్నలిస్టులకు ఎవరైనా అన్యాయం తలపెట్టే ప్రయత్నాలు సాగుతున్నట్లు ప్రచారం జరుగుతున్నందున జర్నలిస్టులు ఉద్యమాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు అన్యాయం జరిగే ఎలాంటి ప్రయత్నాలనైనా తిప్పికొట్టేందుకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల హక్కులకు భంగం కలగకుండా ప్రత్యక్ష పోరాటాలకు టియుడబ్ల్యూజే హెచ్143 జిల్లా కమిటీ సన్నద్ధంగా ఉంటుందని, ప్రత్యక్ష పోరాటాలకు మండల నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులందరూ ఐకమత్యంతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్ అవ్వారి భాస్కర్ తెలంగా ణలో గడిచిన పదేళ్ళ కాలంలో అధికారంలో ఉన్న ప్రభుత్వంతో స్నేహపూర్వక వాతావరణంలో జర్నలిస్టులకు అవసరమైన అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందని, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిధిని సమకూర్చుకొని కరోనా సమయంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలిచి ఒ క్కొక్క కుటుంబానికి రెండు లక్షల రూపాయలు సహాయం అందించడంతో పాటు వారి పిల్లల విద్యాభివృద్ధి కోసం కృషి చేయడం జరి గిందని వివరించారు. మునుగోడు నియోజకవర్గంలోని చండూరు, నాంపల్లి, మర్రిగూడెం, గట్టుప్పల్, మునుగోడు మండల నూతన కమిటీలను వెంటనే సమన్వయంతో ఏర్పాటు చేయాలని కోరారు. సభ్యత్వం ఉన్నవారికి మాత్ర మే కమిటీలలో చోటు కల్పించా లని సూచించారు. జర్నలిస్టుల విస్తృ తస్థాయి సమావేశానికి కార్యక్రమానికి హాజరై జర్నలి స్టులను ఉద్దేశించి మాట్లాడారు. సీనియర్ జర్నలిస్ట్ గాలెంక గురుపాదం మాట్లాడుతూ జర్నలిస్టుల కు పైసా ఆదాయం ఐక్యతతో మెలగడం లేదని, ఐక్యత లోపిస్తే జర్నలిస్టుల ఉనికి ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించారు. ఇటీవల జిల్లా టీయూ డబ్ల్యూ జే జిల్లా ఉపాధ్యక్షులుగా నియ మితులైన పోలగోని లక్ష్మీకాంత్ గౌడ్‌ను సమావేశం ఘనంగా సన్మానించింది. అనంతరం ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ టీయూడబ్ల్యూజే -143 నూతన కమిటీకి అధ్యక్షులుగా బొడ్డుపల్లి సతీష్ ( tv5) , నియోజకవర్గ ప్రధా న కార్యదర్శిగా కోడి రాములు ( మ న తెలంగాణ) ను సమావేశం ఏకగ్రీ వంగా ఎన్నుకుంది. నియోజక వర్గ ఉపాధ్యక్షులుగా కామిశెట్టి యాదయ్యను గజం శ్రవణ్ (టైమ్స్ ఆఫ్ వార్త) ఎన్నుకున్నారు. త్వరలో పూర్తిస్థాయి కమిటీని ప్రకటిస్తామని నూతన అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డుపల్లి సతీష్, కోడి రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల క్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కా ర్యదర్శి సల్వాది జానయ్య, జిల్లా కమిటీ నాయకులు వీరస్వామి, నరసింహ గౌడ్, సైదులు, ఎం గాల య్య, శ్రీశైలం, రామస్వామి, జి వినోద్ కుమార్ తదితరులు పాల్గొ న్నారు.

# శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రతి ఉద్యోగి పదవి విరమణ అనివార్యమని పదవి విరమణ అనంతరం ప్రతి ఉద్యోగి తన శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని సింగరేణి ఏరియాలోని కాసీపేట 1 గని మేనేజర్ భూశంకరయ్య తెలిపారు. గనిలో మెకానికల్ ఫోర్ మెన్ గా విధులు నిర్వహిస్తూ, శుక్రవారం పదవి విరమణ పొందుతున్న టిబిజికేఎస్ నేత వొడ్నాల రాజన్న కు సింగరేణి యాజమాన్యం, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా గనిపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను సింగరేణి యాజమాన్యం, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు శాలువాతో ఘనంగా సన్మానించి, ఘన వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 23 సంవత్సరాలు కాసీపేట గనిలో పిట్టర్, మెకానికల్ ఫోర్ మెన్ గా పని చేసిన ఆయన సేవలను కొనియాడారు. సింగరేణి యాజమాన్యానికి, ఉద్యోగులకు వారిధిగా ఉంటూ, మంచి సంబంధాలు కొనసాగించారని, ఉత్పత్తి, రక్షణ విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు దాగం మల్లేష్, బియ్యాల వెంకటస్వామి, మీనుగు లక్ష్మీనారాయణ, టీబీజీకేఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, జే రవీందర్, ఓ రాజశేఖర్, ఐఎన్టీయూసీ నాయకులు బన్న లక్ష్మణ్ దాస్, సమ్మయ్య, రవీందర్, కన్నయ్య, రాజన్న, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు కనుకుల తిరుపతి, కృష్ణ, ఎస్టి అసోసియేషన్ లైజన్ అధికారి బాబు, ధరావత్ తిరుపతి, సిఐటియు నాయకులు ఎస్ వెంకటస్వామి, దెబ్బడి తిరుపతి, ఉద్యోగ సంఘాలు, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు సిద్ధం తిరుపతి, అగ్గి సత్తయ్య, ఉష్కామల్ల గోపాల్, బాపు, రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ వేముల కృష్ణ, గని రక్షణ అధికారి రవీంద్ర నిఖిల్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, ఇంజనీర్ మధుకర్, గని సంక్షేమ అధికారి మీర్జా జిస్ జీషాన్, యూనియన్ నాయకులు రాజేందర్, ఆంజనేయులు, అనిల్, రవీందర్, రంజిత్ లు పాల్గొన్నారు.

# నేతకాని మహార్ కులానికి న్యాయం చేయండి

**ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో వెనుకబడిన నేతకాని మహార్ కులానికి న్యాయం చేయాలని నేతకాని మహార్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సునార్కార్ రాంబాబు కోరారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ ఆదేశాల మేరకు శుక్రవారం హైదరాబాద్ బూర్గుల రామకృష్ణారావు భవన్లో ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమీషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ, వర్గీకరణ గ్రూపులో 1,2,3 లకు బదులుగా ఏబిసిడి లు ఏర్పాటు చేసి, నేతకాని, మహార్ లను గ్రూప్ సి లో ఉంచి, మాల, మరికొన్ని అభివృద్ధి చెందిన కులాలను గ్రూప్ డి లో చేర్చాలని కోరారు. డాక్టర్ షమీమ్ అక్తర్ ప్రభుత్వానికి ఇచ్చిన వర్గీకరణ నివేదికలో మాలసాలే, నేతకాని లను గ్రూప్ 3లో చేర్చారని, మాలసాలే రాష్ట్రంలో లేదు అని, ఇది మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రంలో ఉంటుందన్నారు. నేతకాని కులస్తులు రాష్ట్రంలో 1,33,072 జనాభా కలిగి, మాల, మాదిగల తర్వాత మూడవ స్థానంలో అతిపెద్ద దళిత కులంగా నేతకాని కలం ఉందని తెలిపారు. అదేవిధంగా నేతకానీలు అసిఫాబాద్, కాగజ్ నగర్, ఆదిలాబాద్ ప్రాంతాలలో మహార్ లుగా 31,938 మంది కుల ధ్రువీకరణ పత్రం కలిగి ఉన్నారన్నారు, నేతకాని కులానికి ప్రత్యేక గ్రూప్ ఏర్పాటు చేయాలని కోరారు. గ్రూప్ బి లో ఉండి నాలుగో స్థానంలో 1,11,710 మంది జనాభా కలిగి ఉన్న బేడ,బుడగ జంగాలను, మరికొన్ని కులాలను కలిపి 1,71,682 జనాభాతో గ్రూప్ 1గా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. సామాజికంగా, విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఏజెన్సీ ప్రాంతాలలో ఎలాంటి హక్కులు లేకుండా పేదరికంలో మగుతున్న నేతకానీ కులాన్ని, మరికొన్ని కులాలతో కలిపి గ్రూప్ సి లో ఉంచాలని కోరారు. అదేవిధంగా నేతకానీలు మెరుగైన ప్రయోజనాలు పొందేలా, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన మాల, ఇతర కులాల గ్రూప్ డి చేర్చి, అన్ని రకాల న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి గంగాధర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కామెర అనూష, రాష్ట్ర యువజన అధ్యక్షుడు అనపర్తి యువరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సంతోష్, నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జుమ్మిడి గోపాల్ లు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఉద్యమిస్తాం..!

**కేజీ కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు ఇకనైనా అమలు చేయకపోతే ఊరుకునేది లేదని ఊరూరా ఉద్యమిస్తామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అన్నారు.శుక్రవారం దంతాలపల్లిలో గుండగాని లింగయ్య అధ్యక్షతన జరిగిన కల్లుగీత కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఇటీవల సంఘం రాష్ట్ర సదస్సు నిర్వహించి 22 డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చామని,ఏడాది కాలంలో ఎన్నోసార్లు మంత్రులను కలిసి వినతి పత్రాలు ఇచ్చామని అన్నారు. ప్రమాద నివారణకు 20 వేల సేఫ్టీ కిట్లు తప్ప ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్ గ్రేషియా ఏడాది నుండి ఇవ్వడం లేదని మేనిఫెస్టోలో మాత్రం నెల రోజుల లోపు ఇస్తామని చెప్పారన్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరణ చేసిన కాటమయ్య రక్షణ కవచం ఈ 8 నెలల కాలంలో 20 వేలు మాత్రమే పంపిణీ చేశారని మిగతా వృత్తి చేసే వారందరికీ ఇవ్వాలన్నారు. నెక్లెస్ రోడ్డులోని నీరా కేఫ్, టాడి కార్పొరేషన్ కు అప్పగించాలని, నందనములోని ప్రాజెక్టు ప్రారంభించాలని అన్నారు. ప్రమాదానికి గురయ్యే వారికి టాడి కార్పొరేషన్ నుంచి ఇచ్చే ఆర్థిక సహాయం నిలుపుదల చేశారని వీటిని వెంటనే కొనసాగించాలన్నారు, ఏజెన్సీ ఏరియాలోని సొసైటీలను పునరుద్ధరించాలని,ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం పెడతామని, జనగామ జిల్లాకు పాపన్న పేరు పెడతామని, వృత్తి పెన్షన్ 4 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలని లేని పక్షంలో భవిష్యత్ లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. మార్చిలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో 5 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ సదస్సు లో ముఖ్య సలహాదారులు గునిగంటి మోహన్, జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న, డోర్నకల్ మండల అధ్యక్షులు మేకపోతుల అంజయ్య, పి ఏ సి ఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్ ,గౌరవ అధ్యక్షులు కొత్త కొమురెల్లి, సలహాదారులు కొత్త అంతయ్య, మండల ప్రధాన కార్యదర్శి తండ రాములు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా త్రాగునీరు సరఫరాకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



జిల్లావ్యాప్తంగా త్రాగునీరు సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మున్సిపల్ సంబంధిత యంత్రాంగం పకడ్బందీ ప్రణాళికతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం కేసముద్రం మండలం, రంగాపురం గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీని జిల్లా కలెక్టర్ సందర్శించారు. వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు త్రాగునీరు అందించుటలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమస్య పరిష్కరించాలని ఆదేశిం చారు. వేసవికాలం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అందించే త్రాగునీరు సరఫరాకు ఆటంకం లేకుండా ఇప్పటికే సంబంధిత సిబ్బంది అందరికీ తగు ఆదేశాలు జారీ చేశామని, చిన్న చిన్న మరమ్మత్తులు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించాలని, మున్సిపల్ పరిధి, గ్రామపంచాయతీ పరిధిలలో మిషన్ భగీరథ, ఇతర హ్యాబిటేషన్స్ ద్వారా సరఫరా అయ్యే త్రాగునీరును నిరంతరం పరిశీలిస్తూ ఉండాలనీ సూచించారు. ప్రతిరోజు గృహాలకు, హాస్టళ్లకు షెడ్యూలు ప్రకారము మంచి నీటిని సరఫరా చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో గ్రామపంచాయతీ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది మిషన్ భగీరథ ఇంజనీరింగ్ సిబ్బందితో ప్రతిరోజు సమన్వయం చేసుకుంటూ ఉండాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, మిషన్ భగీరథ ఈఈ లక్ష్మారెడ్డి సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# పదవి విరమణ ఉద్యోగికి ఘన వీడ్కోలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




సింగరేణి ఏరియా సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో వాల్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తూ శుక్రవారం పదవి విరమణ చేస్తున్న నామల కనకయ్య దంపతులకు ఘనంగా వీడ్కోలు పలికారు. శుక్రవారం ఏరియా సివిల్ కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన కార్యక్రమంలో నాగుల కనకయ్య దంపతులను సింగరేణి యాజమాన్యం, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి, పలు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు శాలువాతో ఘనంగా సన్మానించి, అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సివిల్ డివైస్ఈ జయప్రకాష్, సూపర్వైజర్ జెట్టి రాకేష్, ఏఐటియుసి ఉపాధ్యక్షుడు మర్రి వెంకటేశ్వరరావు, సివిల్ పిట్ కార్యదర్శి కలువల శ్రీనివాస్, సహాయ పిట్ కార్యదర్శి చెట్టి రాజేందర్ లు పాల్గొన్నారు.

# ఆర్పీఐ (ఏ) మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడిగా రహమత్ ఖాన్

**ఆర్పీఐ (ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆథవాలే )పార్టీ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన మహమ్మద్ రహమత్ ఖాన్ ను నియమించడం జరిగిందని ఆర్పిఐ (ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈమేరకు రహమత్ ఖాన్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తుంగపిండి రమేష్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు ఉధృతం చేసి, సమస్యల పరిష్కారంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం రహమత్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజా సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తానని జిల్లాలో పార్టీని ప్రజల ముందుకు తీసుకు పోవడానికి తన వంతుగా కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చినందుకు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగపిండి రమేష్,జిల్లా నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ పులిపాక శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గరిగే వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఎండీ యాకూబ్, నాయకులు ఎండి రహీం బాబా లు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశంలో పలు తీర్మానాలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్ జిల్లా సర్వసభ్య సమావేశం శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టీఎన్జీవో భవనంలో నిర్వహించగా, ఈ సమావేశంలో పలు తీర్మానాలకు ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం జరిగిందని సంఘం జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కార్యదర్శి ఎండి హబీబ్ హుస్సేన్ లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి అధ్యక్షత వహించగా, ఈసమావేశంలో సంఘం అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కార్యదర్శి ఎండి హబీబ్ హుస్సేన్ లు పలు తీర్మానాలు ప్రవేశపెట్టగా, సొసైటీ సభ్యులు ఆమోదంతో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందన్నారు. టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ఫేస్ 1,2 లో గల అంతర్గత సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలు నిర్మించాలని, అవసరమైనచోట విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఫేస్ 2 లో ఉన్న 11 కెవి విద్యుత్ టవర్ తీగలను తొలగించుట, ఫేస్ 3 గల టవర్ ను తొలగించి వేరేచోట ఏర్పాటు చేయుట గురించి తీర్మానాలు చేశావని తెలిపారు. సొసైటీలో ఇంకా అర్హులైన వారికి ప్లాట్లు ఇచ్చి, పొజిషన్ రాని వారికి ఫేస్ 3లో కోర్టు కేసులు క్లియర్ కాగానే ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఎస్ మొండయ్య, సంయుక్త కార్యదర్శి భూముల రామ్మోహన్, కోశాధికారి డి రాజమౌళి, కార్యవర్గ సభ్యులు నాగుల గోపాల్, బి కళావతి, ఏవిఆర్డి ప్రసాదరావు, సయ్యద్ ఇంతియాజ్ అహ్మద్, న్యాయ సలహాదారులు పుప్పాల హనుమంతరావు, సభ్యులు సంగర్స్ సంతోష్, ఎస్ రమేష్, పి తిరుపతి రెడ్డి, శ్రీపతి బాపురావు, పొన్న మల్లయ్య, ఎల్ గోవింద్ రెడ్డి, బి లలిత, ఏ సునీత, సిహెచ్ మధుసూదన్ రెడ్డి లు పాల్గొన్నారు.

# జనరల్ మజ్దూర్ పేరును జనరల్ అసిస్టెంట్ మార్పును సింగరేణిలో అమలు చేయాలి

**ఎస్సిఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



కోలిండియా మాదిరి సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న జనరల్ మజ్దూర్ పేరును జనరల్ అసిస్టెంట్ గా చేసిన మార్పును సింగరేణిలో సైతం అమలు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లా యిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు శుక్రవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. జేబీసీసీఐ-11వ కమిటీ 4వ సమావేశంలో అన్ని యూనియన్లు కేటగిరీ-1 కింద పనిచేసే జనరల్ మజ్దూర్ డీసిగ్ నేషన్ మార్పు ప్రతిపాదన గురించి చర్చించగా, జనరల్ మజ్దూర్ నాన్-ఎగ్జిక్యూటివ్ కేడర్ ఉద్యోగుల హోదాను ఇప్పుడు జనరల్ మజ్దూర్ నుండి జనరల్ అసిస్టెంట్ గా మార్చాలని యాజమాన్యం అంగీకరిస్తూ శుక్రవారం కోలిండియా యాజమాన్యం ఉత్తర్వులు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ మార్పుతో బొగ్గు పరిశ్రమలో పనిచేసే కార్మికులకు మరింత గౌరవప్రదమైన గుర్తింపును అందిస్తుంద న్నారు. అన్ని యూనియన్లు సమిష్టిగా యాజమాన్యంపై ఒత్తిడి తేవడంతోనే ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చిందని, సమిష్టి పోరాటాలు ఎప్పటికైనా విజయం సాధిస్తుందనే దానికి నిదర్శనంగా దీనిని చెప్పవచ్చునని తెలిపారు. కోలిండియా యాజమాన్యం విడుదల చేసిన ఉత్తర్వులను సింగరేణి యాజమాన్యం సైతం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
01-03-2025



# ఘనంగా టైలర్స్ డే వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ మేరు కుల సంఘం, ట్రైలర్స్ ల ఆధ్వర్యంలో శుక్రవారం టైలర్స్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ మార్కెట్ కమిటీ అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ నేత మంద తిరుమల్ రెడ్డి,మార్కెట్ కమిటీ సభ్యులు గంప ఆంజనేయులు లు హాజరై,ముందుగా కుల దైవం శంకర దాసమయ్య చిత్రపటానికి కుల సంఘం నాయకులు, పెద్దల తో కలిసి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా పట్టణ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు తమ్మిశెట్టి విజయ మాట్లాడుతూ, మేరు కులస్తులు ఉపాధి కోసం, పనిముట్ల కోసం ప్రభుత్వం సబ్సిడీని అందజేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ నేత, వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి మంద తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ, మనిషి జీవితంలో వేసుకునే దుస్తులను అందంగా తీర్చిదిద్దడంలో మేరు కులస్తులది ప్రధాన పాత్ర అని తెలిపారు. అనంతరం సంఘం అధ్యక్షుడు రాయబారపు వెంకన్న,గౌరవ అధ్యక్షుడు రాయబారపు జనార్దన్ లు మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం టైలర్స్ డే వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని,ఈ సంవత్సరం సైతం పెద్ద సంఖ్యలో టైలర్లు కార్యక్రమానికి హాజరుకావడం సంతోషకరమైని ఆనందం వ్యక్తం చేశారు. దర్జా లేని దర్జీ బతుకులు తమవని,అటువంటి ధీనమైన పరిస్థితిలో ఉన్న టైలర్ లను



ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. రెడీమేడ్ దుస్తులు, కార్పొరేట్ షాపింగ్ మాల్ లు రావడంతో చేతి పనిముట్లతో పని చేసే మేరు కులం అణగారి పోయి, అంతరించిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు మిషిన్ తో కుట్టే దుస్తులు వాడే సమయంలో చేతినిండా పని ఉండేదని, ప్రస్తుతం కాలంలో కుట్టు మిషన్ పని లేకపోవడంతో మేరు కులస్తుల కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రవీందర్, పట్టణ ఉపాధ్యక్షులు రాయబారపు కిరణ్, గట్ల సారంగపాణి, కోశాధికారి మామిడిశెట్టి సూర్యనారాయణ,ఉపాధ్యక్షుడు గట్ల సారంగపాణి, సభ్యులు కర్నె వెంకన్న, గంగాధర్, లక్ష్మణ్, రవి, సుజిత్, రాము, సూర్య ప్రకాష్, సత్యనారాయణ, శ్రీనివాస్, రాజీనా, రాజు, కుమార్, సతీష్ టైలర్ దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక సీజ్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మండలంలోని పులిమడుగు గ్రామంలో అక్రమంగా నిలువ ఉంచిన 30 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేయడం జరిగిందని మండల తహశీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలో ఎవరైనా అక్రమంగా ఇసుక, మట్టి రవాణా చేస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో రంజాన్ పండుగను ప్రజలు శాంతియుత వాతావరణంలో సామరస్యంగా జరుపుకోవాలని, సంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, మంచిర్యాల, జైపూర్ ఏసిపి లు ప్రకాష్, వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు లతో కలిసి మండలాల తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, ముస్లిం మత పెద్దలతో రంజాన్ పండుగ వేడుక నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, పండుగలను ప్రజలంతా సామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. రంజాన్ మాసం, ఈద్ ఉల్ ఫితర్ పండుగ నిర్వహణ కొరకు సంబంధిత శాఖల సమన్వయంతో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. త్రాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్యం, రేషన్ ఇతర సౌకర్యాలపై శ్రద్ధ వహించాలని, గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్, త్రాగునీటి సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రార్థన సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా జరుగాలని, రంజాన్ మాసంలో ఏ ప్రాంతాలోనూ అనవసరమైన లోడ్ షెడ్డింగ్ ను అనుమతించకూడదని, ఇఫ్తార్, సెహ్రీ సమయాలలో నిరంతయారంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. మసీదులు, ప్రార్థనా మందిరాలు, ప్రజా ప్రదేశాలలో శుభ్రంగా ఉంచాలని, రోడ్లపై సరైన లైటింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రంజాన్ మాసంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ అధికారులు సంబంధిత అధికారుల సమన్వయంతో బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, మార్కెట్, మసీదుల సమీపంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలందరు పండుగలను సామరస్యంతో శాంతియుత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వచ్చే విద్యా సంవత్సరానికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



వచ్చే విద్యా సంవత్సరం 2025-26 ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి గ్రామీణాభివృద్ధి, విద్య, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి, వెనుకబడిన తరగతులు, మైనార్టీ సంక్షేమ, గిరిజన సంక్షేమశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు, అభివృద్ధి పనుల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 2025-26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసించే విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులు విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే తయారు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తరగతుల వారిగా విద్యార్థినీ,విద్యార్థులకు సంబంధించిన కొలతలు తీసుకొని జిల్లాలో గుర్తించబడిన 630 స్వయం సహాయక సంఘాల సభ్యుల సమన్వయంతో ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి ఎంబి రికార్డులు పూర్తి అయిన వాటికి చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో సంక్షేమశాఖల పరిధిలో విద్యార్థినీ, విద్యార్థుల సంక్షేమం దిశగా వసతిగృహాల ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని సంక్షేమ వసతి గృహాలలో తప్పనిసరిగా నిద్ర చేయాలని, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతిగృహంలో కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించాలని, విద్యార్థులకు అందించవలసిన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. దినపత్రికలలో ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు తక్షణమే స్పందించి వివరణ అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జనరల్ మజ్దూర్ కార్మికుల డిజిగ్నేషన్ మార్పు

### జనరల్ అసిస్టెంట్ గా ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం

### బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణిలో పనిచేస్తున్న బదిలీ వర్కర్, జనరల్ మజ్దూర్ కార్మికుల డిజిగ్నేషన్ మార్పు చేస్తూ, జనరల్ అసిస్టెంట్ గా సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి పరిశ్రమ చరిత్రలో బదిలీ వర్కర్, జనరల్ మజ్దూర్ డిజిగ్నేషన్ తో ఏళ్ల తరబడి సామాజిక అసమానతలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికులను యాజమాన్య ప్రతినిధులు సంవత్సరాల తరబడి సమాజంలో ఇబ్బందులు పెడుతున్నారని, కార్మిక బస్తీలలో సైతం తోటి కార్మికులతో సైతం వారు అవస్థలు పడుతున్నారని, కార్మిక పిల్లలు చదువుకునే కార్పొరేట్ పాఠశాల కళాశాల సైతం సోషల్ స్టేటస్ పేరు తోటి తోటి కార్మికుని పిల్లలను అవమాన పరుస్తూ జరుగుతున్న అసమానతను సింగరేణి పర్యటనలో బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి గ్రహించారన్నారు.

ఆయన ఆదేశాల మేరకు గత సంవత్సరం ఫిబ్రవరి 6, 2024 రాజస్థాన్ జైసల్మార్ లో జరిగిన స్టాండర్డ్ డైజేషన్ కమిటీ 2వ సమావేశంలో కమిటీ సభ్యులు సుధీర్ గురుడే, మజ్రుల్ హక్ అన్సారి, సింగరేణి నుండి తాను సుదీర్ఘంగా కోలిండియా, సింగరేణి యాజమాన్యంతో చర్చించి, బదిలీ వర్కర్, జనరల్ మజ్దూర్ డిజిగ్నేషన్ ను వెంటనే రద్దు చేస్తూ, పరిశ్రమలలో గౌరవప్రదమైన, తోటి కార్మికులతో ఉండే విధంగా జనరల్ అసిస్టెంట్ గా మారుస్తూ, ఒప్పందం చేసుకున్నారని గుర్తు చేశారు. ఒప్పందం జరిగి అమలుపై జాప్యం చేస్తున్న కోలిండియా యాజమాన్య ప్రతినిధులతో కొత్తకాపు లక్ష్మారెడ్డి మాట్లాడి, ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాల్సిందిగా కోరడంతో వెంటనే స్పందించిన కోలిండియా యాజమాన్య ప్రతినిధులు ఫిబ్రవరి 6,2025న డిజిగ్నేషన్ మార్పు ఒప్పం దాన్ని అమలు చేయుటకు త్వరలోనే ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారన్నారు. సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న బదిలీ వర్కర్, జనరల్ మజ్దూర్ కార్మికుల డిజిగ్నేషన్ మార్పుపై సింగరేణి పుట్టినప్పటి నుండి ఇప్పటివరకు స్పందించని కార్మిక సంఘాల వైఖరిని కార్మికులు గమనించాలని కోరారు. సింగరేణి వ్యాప్తం గా సంస్థ పరంగా సోషల్ స్టేటస్ పెంచుతూ, గౌరవప్రదమైన డిజిగ్నేషన్ మార్పు చారిత్రాత్మకమైన ఒప్పందమని తెలిపారు. అన్ని గనులలో బదిలీ వర్కర్, జనరల్ మజ్దూర్ కార్మికులు సం బరాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు డొనికెల రమేష్, ఏరియా కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్ లు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల పకడ్బందీగా నిర్వహించాలి : రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి

- ప్రశ్నా పత్రాల తరలింపు పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించాలి
- పరీక్ష కేంద్రాలకు ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదు
- మార్చి 31 వరకు ఎల్.ఆర్.ఎస్ చేసుకుంటే రుసుములో 25% రాయితీ
- సబ్ రిజిస్టర్ లు ఎల్ఆర్ఎస్ కింద నూతన దరఖాస్తులు స్వీకరించాలి
- ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ )కె. వీరబ్రహ్మాచారి లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షల పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, మార్చ్ 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. పరీక్షల నిర్వహణకు



అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తయిందని, ప్రశ్న పత్రాలు జిల్లాకు చేరుకున్నాయని, రేపటి నుంచి ప్రశ్నాపత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో నుంచి పోలీస్ స్టేషన్లకు చేరుతాయన్నారు. ప్రశ్నాపత్రాలు తరలింపు పోలీసు బందోబస్తు మధ్య ఉంటుందని అన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాలు జిల్లాలో జరిగాయని, అవసరమైన మేర ఫ్లయింగ్ స్క్వార్డులను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. పరీక్షలు నిర్వహించి సంబంధిత జవాబు పత్రాలు పోస్టల్ ద్వారా పంపే వరకు వరకు జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉండాలని, సండే పంపు లోపల జిరాక్స్ షాపులను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యార్థులను పూర్తిగా చెక్ చేసి లోపలికి అనుమతించాలని ఎటువంటి కాపీయింగ్ కు పరీక్ష కేంద్రాల్లో అవకాశం ఉండవద్దని సీఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరు సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకుని రావడానికి వీలు లేదని సిఎస్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన త్రాగు నీరు, విద్యుత్ సరఫరా ఉండాలని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టిసి బస్సులు నడపాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ పై సమీక్షిస్తూ సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ – 2020 క్రింద 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ మాత్రమే జరిగిందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ఫ్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్దికరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుము లో 25% మినహాయింపు ఉంటుందని సమాచారం అందించామని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి మదర్, తొర్రూరు ఆర్డీవోలు జి గణేష్, డిపిఓ హరిప్రసాద్, డిఇఓ రవీందర్ రెడ్డి, మహబూబాబాద్, తొర్రూరు, డోర్నకల్, మరిపెడ , మున్సిపల్ కమిషనర్లు ఎం రవీందర్, పి.శాంతికుమార్, ఉదయ్, నరేష్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రావినూతల ఉన్నత పాఠశాలల్లో ఘనంగా జాతీయ సైన్స్ డే

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల పరిధిలోని రావినూతల ఉన్నత పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమముల్ పిల్లలు తయారు చేసిన విరిధ రకాల సైన్సు ప్రయోగాలను ప్రదర్శించారు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎ. పుల్లయ్య సైన్స్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమములో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయు సి. హెచ్.కోటీశ్వరావు, పి.సరస్వతి జీవశాస్త్ర ఉపాధ్యాయిమలు వి.ప్రమీల,జ్యోతి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# 6నుండి బషీర్ ఫారం రైల్వేగేటు మూసివేత...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని పోచారం వద్ద గల బషీర్ ఫారం రైల్వేగేటును ఈనెల 6వ తేదీ నుండి మూసి వేస్తున్నట్టు సికింద్రాబాద్ డివిజన్ రైల్వే ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబందించిన నోటీసును శుక్రవారం ఎడపల్లి తహసీల్దార్ కు,పోలీస్ స్టేషన్ కు పంచాయతీ సెక్రటరీకి అందజేశారు. బషీర్ ఫారం రైల్వేగేటు వద్ద అండర్ పాస్ రహదారిని నిర్మించడం కోసం ఈగేటును మూసి వేస్తున్నట్టు ప్రకటనలో తెలిపారు. గతంలో ఈ రైల్వేగేటును ఇలాగేపూర్తిగా మూసివేయడంతో ఈమార్గం గుండా ప్రయాణం సాగించే పోచారం గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకించి నిరసనలు వ్యక్తం చేసారు. ఈరైల్వేగేటు మూయవద్దని ఆందోళనకు దిగడంతో పాటు ఎంపీ అరవింద్ కు విన్నవించడంతో, ఎంపీ ఆదేశాల మేరకు రైల్వే అధికారులు ప్రయత్నం విరమించారు. తిరిగి ప్రస్తుతం అండర్ పాస్ రహదారి నిర్మాణం కోసం తిరిగి ఈ మార్గాన్ని మూసివేస్తున్నారు. ఈ మార్గం గుండా ప్రయాణించే వారు ఇకనుండి దూపల్లి గేటు నుండి తమ ప్రయాణాలు కొనసాగించాలని రైల్వే అధికారులు తెలిపారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
01-03-2025
7

# ఏకశిలలో ఘనంగా సైన్స్ ఫేర్ వేడుకలు..

ఐనవోలు,28ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:



హనుమకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని ఖమ్మం హైవేలోని ఏకశిల సి.బి.ఎస్.ఇ, స్టేట్ స్కూల్స్ లో సైన్స్ ఫేర్ పోటీలు ఘనంగా నిర్వహించారని, విద్యార్థులు అద్భుతమైన శాస్త్రీయ ప్రతిభ కనబరిచి, పాఠశాల స్థాయి బహుమతులకు ఎంపికయ్యారని ఏకశిల విద్యా సంస్థల అధినేత డా.గౌరు తిరుపతి రెడ్డి తెలిపారు. మిషన్ ఇనోవేషన్ ఆఫ్ ఏకశిల అనే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ డా.శ్రీ గౌరు తిరుపతి రెడ్డి విద్యార్థులు గైడ్ టీచర్స్ సహకారంతో తయారుచేసిన సుమారు 407 ప్రాజెక్టులను పరిశీలించి, బహుమతులకు ఎంపికైన విజేతల్ని, ఉపాధ్యాయుల్ని అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జనాభా అతిగా పెరుగుతున్న దృష్ట్యా తదనుగుణంగా సైన్స్ ఆవిష్కరణలు జరిగినప్పుడు మాత్రమె మానవ జీవనం సాధ్యమన్నారు. అందువలన వ్యయ, ప్రయాసలకోర్చి, గణితం, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రంలకి సంబంధించిన అటల్ టింకరింగ్ ల్యాబుల్ని ఏర్పాటు చేశామని, సైంటిఫిక్ కోణంలో విద్యకొ నసాగాలని ఇలాంటి సైన్స్ ఫేర్స్, శాస్త్రీయ



అవగాహనా సదస్సులు నిర్వహిస్తూ, విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీస్తున్నామన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.డి. బాబా మాట్లాడుతూ... భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ఆధునిక ప్రయోగశాలలు, నిష్ణాతులైన శిక్షకులను ఏర్పాటు చేసి, శాస్త్రీయ విధానాలని బోధింపచేస్తున్నామని, రేపటి భారతావనికి యువ సైంటిస్టులను అందించాలనే సుసంకల్పంతో మిషన్ ఇన్నోవేషన్ ఇన్ ఏకశిల అనే నినాదంతో ముందుకు వెల్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కె.రవి కిరణ్, మ్యాథ్స్, సైన్స్, సోషల్ గైడ్ టీచర్స్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ కొరకు అన్ని జిల్లాలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. శుక్రవారం ఆమె హైదరాబాద్ నుండి ఇంటర్ బోర్డు కమీషనర్ కృష్ణఆదిత్య, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నత అధికారులు, జిల్లా అధికారులతో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, మార్చి 5 నుండి మార్చి 25 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇంటర్ వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు, వెలుతురు, ఫ్యాన్లు ఇతర ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రశ్నాపత్రలు, జవాబు పత్రాల తరలింపులో బందోబస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎల్ఆర్ఎస్ – 2020 పథకంలో భాగంగా ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. మార్చి 5 నుండి మార్చి 25 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 4 వేల 965 మంది జనరల్, 935 మంది ఒకేషనల్, ద్వితీయ సంవత్సరంలో 5 వేల 625 మంది, 1 వేయి 15 మంది ఒకేషనల్ విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్, ఫ్యాన్లు, వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు త్రాగునీటి ఏర్పాట్లు చేస్తామని, ప్రతి పరీక్ష కేంద్రంలో అత్యవసర వైద్య సేవలు నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. పరీక్షలకు అనుగుణంగా ఆర్టిసి అధికారుల సమన్వయంతో సమయానుసారంగా బస్సులు నడిపించేందుకు చర్యలు తీసుకుంటామని, పరీక్ష ప్రశ్నా పత్రాలు, జవాబు పత్రాలను బందోబస్తు మధ్య తరలిస్తామని, పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసివేత ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. భూముల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం చేపట్టిన ఎల్ఆర్ ఎస్ పథకంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, మంచిర్యాల ఏసిపి ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎడపల్లి మండలంలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




ఎడపల్లి మండలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. సర్ సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్ట్ కనుగొనడంతో ప్రభుత్వం ప్రతీ ఏటా ఫిబ్రవరి28న జాతీయ విజ్ఞాన దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించిందని పలువు హెడ్మాస్టర్లు తెలిపారు.సర్ సివిరామన్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతీ విద్యార్థి విజ్ఞాన శాస్త్రంలో జ్ఞానాన్ని సంపాదించి పేరు ప్రతిష్టలు పొందాలన్నారు.ఈ మేరకు మండలోని పలు స్కూళ్లలో సైన్స్ ప్రాజెక్టు లను విద్యార్థులు ప్రదర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సైన్స్ ప్రాజెక్ట్ లను పరిశీలించి విద్యార్థులను ప్రశంసించారు. ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈమేరకు ఆయా స్కూళ్లలో సరస్వతీ దేవి,సర్ సివి రామన్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా స్కూళ్ల హెడ్మాస్టర్లు,



టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేసిన మేరు టైలర్స్ అసోసియేషన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జాతీయ టైలర్స్ డే ను పురస్కరించుకొని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేకు మేరు టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. నేషనల్ టైలర్స్ డే సందర్భంగా ఆదర్శనగర్ లోని మీరు భవన్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గీకొండ గంగదాసు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఇందులో భాగంగా మేరు సంఘం ఆధ్వర్యంలో పలు డిమాండ్లను ప్రస్తావించారు. మేరు కులావృత్తులు చేసుకునే వారికీ ఉచిత కరెంటు ఇవ్వాలని, మేరు కుల కార్పొరేషన్ ఏర్పాటుకు పరిమితం కాకుండా మేరు కుల సంఘం అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలనీ, మేరు కుల వృత్తులు చేసుకునే వారికీ ప్రభుత్వం చొరవ తీసుకోని 5 లక్షల ఇన్సూరెన్స్ కూడా ఇవ్వాలని, 50 ఏళ్ల పై బడిన మేరు సోదరులకు పెన్షన్ సదుపాయం కూడా కల్పించాలని, బట్టలు కుట్టే దర్జీ సోదరి, సోదరిమనులకు కుట్టు మిషన్లు ఉచితంగా అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వాలు చేపట్టి కుల వృత్తులు చేసుకునే వారికీ చేయూతనివ్వాలని పలు డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మీరు సంఘమా ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ప్రతిపాదించారు. మేరు టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దీకొండ గంగదాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యేను మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొట్టూరు గురు ప్రసాద్, కోశాధికారి కొట్టూరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొట్టూరు సురేష్, పుట్టకోట పాండు, గట్ల శ్రీనివాస్, తెంబూరువార్ బాలాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగ కిషన్, జిల్లా మీరు సంఘం అధ్యక్షుడు సోమా హనుమంతరావు, నగర అధ్యక్షుడు దశరథమ్, స్థానిక కార్పొరేటర్ గడుగు రోహిత్, ఎర్రం సుదీర్, మేరు టైలర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సింగు శ్రీనివాస్, మాడిశెట్టి లక్ష్మణ్, వెన్ను రవి మోహన్, కార్యవర్గ సభ్యులు దికొండ తిరుపతి, గట్ల గణేష్, బుర్ర నర్సింగ్ రావు, దర్భుస్తు శ్యామ్, కొట్టూరు సాయన్న, దీకొండ శ్రీధర్, కొట్టురు గంగాధర్, ముఖ్య సలహాదారులు కొట్టూరు అంజయ్య, దీకొండ లక్ష్మణ్, వెన్ను దేవానంద్, మేరు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోసానికి 14 రోజుల రిమాండ్

టాలీవుడ్ నటుడు, వైసిపి సానుభూతిపరుడు పోసాని కృష్ణమురళిని పోలీసులు రాజంపేట సబ్ జైలుకు తరలిం చారు. కులాలు, రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు, వైషమ్యాలు రెచ్చగొట్టేలా గతంలో కామెంట్లు చేసిన కేసులో అరెస్ట్ అయిన పోసానికి అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు కోర్టు రెండు వారాల రిమాండ్ విధించింది. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు ఇరువైపుల వాదనలు కొనసాగాయి. బిఎన్ఎస్ బీఎన్ఎస్ చట్టం ప్రకారం పోసానికి 41ఏ నోటీసులు ఇచ్చి బెయిల్ ఇవ్వాలని ఆయన తరఫున పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. అందుకు మేజిస్ట్రేట్ నిరాకరించి, 14 రోజుల రిమాండ్ విధించారు. మార్చి 12 వరకు రిమాండ్ లో ఉండను న్నారు. మేజిస్ట్రేట్ రిమాండ్ విధించిన అనంతరం పోలీసులు పోసానిని రాజంపేట సబ్ జైలుకు తరలించారు. పోసానిని తమ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉంది.

# రిమార్క్ లేకుండా పదవి విరమణ పొందడం గొప్ప విషయం

## నిజామాబాద్ అడిషనల్ డిసిపి (అడ్మిన్) బసవ రెడ్డి

## ఏఎస్ఐ వెంకయ్య, హెడ్ కానిస్టేబుల్ విట్టల్ కు ఘనంగా విరమణ వీడ్కోలు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

విధి నిర్వహణలో దశాబ్దాల పాటు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించి ఎటువంటి రీమార్క్ లేకుండా పదవి విరమణ పొందడం చాలా గొప్ప విషయమని నిజామాబాద్ అదనపు డిసిపి (అడ్మిన్) జి. బసవారెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా పోలీసు శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందుతున్న ఏఎస్ఐ గా యేముల వెంకయ్య, హెడ్ కానిస్టేబుల్ కోలా విట్టల్ పదవి విరమణ కార్యక్రమాన్ని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ డీసీపీ బసవ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని, సంబంధిత శాఖకు వారు చేసిన సేవలు ఎంతో ఘన నీయమని అభినందించారు. పదవి విరమణ అనంతరం ఎటువంటి అవసరం వచ్చినా ఎల్లవేళలా సహాయపడతామని తెలిపారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఇందులో భాగంగా నిజామాబాద్ పోలీస్ శాఖలో 36 సంవత్సరాలు గా పనిచేసి నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నుంచి ఏఎస్ఐగా పదవి విరమణ పొందుతున్న యేముల వెంకయ్య (8377) 1989 సంవత్సరంలో కానిస్టేబుల్ గా విధుల్లో చేరి 2010 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా, 2017 సంవత్సరంలో ఏఎస్ఐ గా పదోన్నతి పొందాడు. అదేవిధంగా ఆయన సేవలకు గాను ఒక ప్రశంస పత్రం జి.ఎస్లు క్యాష్ రివార్డులు అందుకున్నారు. 30 సంవత్సరాలు పోలీసు శాఖలో పనిచేసిన కోలా విట్టల్ (2822)1995 సంవ త్సరంలో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరి 2022 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందాడు. అనంతరం ఆయన సేవలకు గాను సేవా పథకం, ప్రశంస పత్రం జి.ఎస్. ఈ, క్యాష్ రివార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీనివాస్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ సతీష్, కె. శ్రీనివాస్, తిరుపతి, షకిల్ పాషా, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# మంజ్యాజి నాయక్‌కు ఘన సన్మానం

## శేష జీవితం ఎల్ హెచ్ పి ఎస్ అభివృద్ధికి కృషి చేయాలని సూచన

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



భారతీయ జీవిత బీమా సంస్థలో 2012లో సబ్ స్టార్ గా విధుల్లో చేరి అంచెలంచెలుగా ఎదిగి హెచ్ జి ఏ హొదాలో మాలోతు మంజీయజీ నాయక్ పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పదవి విరమణ సభలో ఎల్ హెచ్ పి ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బోడ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ..... ఎంతో కష్టపడి తండా నుండి ఎదిగి వచ్చి, భారతీయ జీవిత బీమా సంస్థలో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకొని శుక్రవారం పదవి విరమణ పొందిన మంజాజీ నాయక్ కి ముందుగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఎల్ హెచ్ పి ఎస్ ఉద్యమంలో బెల్లయ్య నాయక్ తో కలిసి ఎన్నో ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. లంబాడీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ, అటు ఉద్యోగ హక్కుల కోసం, ఇటు లంబాడీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి మంజీయజీ నాయక్ అని అన్నారు. ఇప్పుడు పదవీ విరమణ పొందిన తర్వాత, ఎల్ హెచ్ పి ఎస్ అభివృద్ధి కొరకు పాటుపడాలని కోరారు. శేష జీవితం అంతా ప్రజల కోసం పనిచేయాలని, లంబాడీల హక్కుల కోసం, పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. మంజాజి నాయక్ కు నిరంతరం అండగా ఉంటామని ఈ సందర్భంగా బోడ లక్ష్మణ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు అజ్మీర శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి తేజవత్ మంగీలాల్, టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవి నాయక్, సేవాలాల్ సేన నాయకుడు బాదావత్ సురేష్, భీమా నాయక్, డాక్టర్ నెహ్రూ నాయక్, తదితర కుల సంఘాల ప్రజా సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంత

## రహదారి పై గుంతను వెంటనే పూడ్చాలి

## భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి జడ సతీష్

వర్ధన్నపేట,28ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:



వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి 563 పై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామంలో జాతీయ రహదారిపై వాటర్ పైప్ లైన్ పగిలి ఏర్పడ్డ గుంతను వెంటనే పూడ్చాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి జడ సతీష్ డిమాండ్ చేశారు.15 రోజుల నుండి రోడ్డుపై ఏర్పడ్డ గుంతను అధికారులు ఇప్పటి వరకు పట్టించుకోకుండా పూడ్చే ప్రయత్నం చేయడం లేదని దానివల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు పట్టించుకుని నిర్లక్ష్యం వహించకుండా గుంతను పూడ్చి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని సతీష్ అధికారులను డిమాండ్ చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
01-03-2025
8

## గాంధేయ సిద్ధాంతాలతో కాంగ్రెస్ పనిచేస్తుంది

### నిజమైన గాంధేయ వాదానికి ప్రత్యక్ష నిదర్శనం రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ కి స్వాగతం పలుకుతున్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ ప్రదేశ్ కమిటీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నూతన ఇన్‌చార్జ్‌గా నియమితులైన ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శులు ముఖ్య అతిథులుగా హాజరైనారు. అలాగే ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు సహా పలువురు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జాతీయ రాజకీయాలతోపాటు పార్టీ సంస్థాగత అంశాలపై చర్చించరు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సీనియర్ నాయకురాలని, పార్టీలో అనేక హోదాలలో వారు పనిచేశారని, మీనాక్షి నటరాజన్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా మారాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి అని అన్నారు.

# యోగా గురువు శ్రీనివాస్‌కు కాకతీయ పురస్కారం

హనుమకొండ,28ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:

గత 25 సంవత్సరాలుగా యోగాలో పోశాల శ్రీనివాస్ చేస్తున్న విశేష సేవలను గుర్తించిన ఇండస్ ఫౌండేషన్ వారు మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా హనుమకొండలో జరిగిన కార్యక్రమంలో కాకతీయ పురస్కారాన్ని ముఖ్య అతిధి మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా అందించటం జరిగిందని పురస్కార గ్రహీత యోగ గురువు పోశాల శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా యోగా గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని భావించి, మానసిక, శారీరక ప్రశాంతతకు యోగా దోహదపడుతుందని భావించి గత 25 సంవత్సరాలుగా భారతీయ సనాతన ధర్మంలోని యోగ విద్యను 150 గ్రామాలలో సుమారు రెండు లక్షల మందికి యోగాలో ఉచిత శిక్షణను అందించినందుకుగాను ఈ పురస్కారం లభించిందని తెలిపారు. యోగా శిక్షణతో పాటు అనేక దేశభక్తి, ఆధ్యాత్మిక, సామాజిక, సాంఘిక కార్యక్రమాల్లో చేసిన విశేష సేవలను గుర్తించి ఇండస్ ఫౌండేషన్ అధినేత ఏనుగుల రాకేష్ రెడ్డి ఈ పురస్కారానికి ఎంపిక చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇండస్ ఫౌండేషన్ అధినేత



ఏనుగుల రాకేష్ రెడ్డి, సి.ఎస్. రంగరాజన్ చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు, స్వామి ప్రణవానంద దాస్, జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు, ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్, పద్మశ్రీ అవార్డు గ్రహీత సమ్మయ్య, మాజీ ఎమ్మెల్యేలు ఎర్రబెల్లి దయాకర్ రావు, తాటికొండ రాజయ్య, వొడితల సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్ బి డివిజన్‌లో పార్కుల పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణా రావు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కెపిహెచ్ బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, అధికారులతో కలసి డివిజన్లోని వివిధ ప్రాంతాల్లో పార్కులను పరిశీలించారు.. ఇదే సందర్భంలో మలేషియన్ టౌన్షిప్ వద్ద 5 ఎకరాలు గల పార్కులో జిహెచ్ఎంసి వారు ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పార్కులు ఆటస్థలాలను అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వం వాకింగ్ కోసం వచ్చే స్థానిక ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయడం సిగ్గుచేటని ఎమ్మెలే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే 5వ ఫేస్ లోని ట్రయాంగిల్ పార్కులో మౌలిక సదుపాయాలు కల్పించి పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేయాలని తెలిపారు. 4వ ఫేస్, ఫస్ట్ బస్టాప్ వద్దగల థీమ్ పార్కును, బస్తీ దవాఖాన ముందుగల పెద్ద పార్కును కూడా పరిశీలించి పెండింగ్ పనులు ఏమన్నా ఉంటే పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.. ఇదే సందర్భంగా గత 10ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని నేడు కనీసం వాకర్స్ పార్కుల్లోకి వాకింగ్ కి వెళ్లాలన్న డబ్బులు వసూలు చేయడం ఎంతో బాధ కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు... ఆనాడు ప్రజలకు ఉపయోగపడతాయని సదుద్దేశంతో ఎన్నో పార్కులను, ఇండోర్ షటిల్ కోర్టులను ఆనాటి మంత్రి కేటీఆర్ సహకారంతో నిర్మించుకున్నామని.. ఇప్పుడు ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగడం లేదని తెలిపారు... ఈ కార్యక్రమంలో నాయకులు డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, రాజేష్ రాయ్, సాయి శ్రీనివాస్, అధికారులు.. ఈఈ శ్రీనివాస్, డీఈ శంకర్, ఏఈ సాయి ప్రసాద్, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి.. వెంకటేష్ గౌడ్, యూబిడి అధికారులు డిప్యూటీ డైరెక్టర్ పద్మనాభం, మేనేజర్ విజయ రాణి, సమత, కార్యకర్తలు, నాయకులు, మహిళా నాయకులు, కాలనీవాసులు, అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాఖండ్‌లో ఘోరం..

మొదటి పేజీ తరువాయి)..

కురుస్తుండటంతో గత మూడ్రోజులుగా ఉత్తరాఖండ్ లో వాతావరణం కఠినంగా ఉన్నది. తీవ్ర వాతావరణ పరిస్థితుల కారణంగా హనుమాన్ చట్టి దాటి ఉన్న హైవేను మూసివేశారు.

రక్షణ బృందాలకు ఆటంకాలు : సహాయక చర్యల్లో పాలు పంచుకోవటం కోసం మూడు, నాలుగు అంబులెన్సులను పంపినట్టు బీఆర్ఓ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సి.ఆర్ మీనా తెలిపారు. అయితే, భారీగా మంచు కురుస్తున్న కారణంగా సహాయక బృందం అక్కడికి చేరుకోవటా నికి ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని వివరించారు. సహాయక చర్యలను కొనసాగించటానికి ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ రంగంలోకి దిగాయని ఎస్డీఆర్ఎఫ్ కమాండెంట్ అర్పన్ యాదవన్ని తెలిపారు. అయితే, ప్రస్తుతం రహదారి మూసేయటంతో ఆ దళాలు చేరుకోవటం కష్టంగా మారిందని చెప్పారు. ఐటీబీపీ ప్రస్తుతం సహాయక చర్యల్లో నిమగ్నమైంది.

## ప్రధానిని చేద్దాం

మొదటి పేజీ తరువాయి)..

సోనియాగాంధీ సూచన మేరకు రేణుకాచౌదరికి, యువతకు అవకాశం ఇవ్వాలన్న రాహుల్‌గాంధీ ఆలోచన మేరకు అనిల్‌కుమార్ యాదవ్‌కు రాజ్యసభ సీట్లు ఇచ్చామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు రాని వారికి, పార్టీ కోసం కష్టపడ్డ వారికే తొలి విడత నామినేటెడ్ పోస్టుల భర్తీలో ప్రాధాన్యం ఇచ్చామని, దాదాపు 80 శాతం మంది డీసీసీ అధ్యక్షులకు నామినేటెడ్ పదవులు దక్కాయని రేవంత్‌రెడ్డి తెలిపారు. నామినేటెడ్ నియామకాల్లో ఏ ఒక్కటీ పైరవీకారులకు దక్కలేదని, కష్టపడ్డ వారికే దక్కాయన్నారు. అయితే, పార్టీ జెండాను మోసిన వారిలో అవకాశాలు దక్కాల్సిన వారు ఇంకా చాలా మంది ఉన్నారని, వీరికి రానున్న రోజుల్లో ప్రాధాన్యం ఇస్తామన్నారు. జిల్లా స్థాయిల్లో నామినేటెడ్ పోస్టులను మార్చి 10లోపు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. వాటిలోనూ అవకాశాలు రాని వారికి జిల్లా, మండల పరిషత్ ఎన్నికల్లో అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. "అవకాశం వచ్చిన వారిలో కొందరు.. పదవి వచ్చేసింది కదా పని చేయాల్సిన అవసరం లేదనుకుంటున్నారని, అవకాశం రాని వారు.. పదవి రానప్పుడు ఎందుకు పనిచేయాలని అడుగుతున్నారు... వీటి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే నామినేటెడ్ పోస్టులు దక్కించుకున్న వారి పని తీరును నిశితంగా పరిశీలిస్తున్నామని, సరిగ్గా పని చేయని వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ రెన్యువల్ చేయబోమని స్పష్టం చేశారు. "అసెంబ్లీ ఎన్నికల వేళ పార్టీ నేతలు, కార్యకర్తలు కసితో పని చేశారు. అందుకే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. ఆ కసి, పట్టుదల ఇప్పుడు ఏమైంది? రాహుల్‌గాంధీని ప్రదానిని చేయాల్సిన బాధ్యత తెలంగాణ నాయకులపై లేదా? బీజేపీ ఓటమి.. తెలంగాణ నుంచే ప్రారంభం కావాలి. రాహుల్‌గాంధీ ప్రధాని అయ్యే వరకూ కసిగా పని చేయాలి" అని పిలుపునిచ్చారు.

# మత సామరస్యంగా పండుగలు జరుపుకోవాలి..

### శాంతియుత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలి..

### బాలానగర్ సీఐ నర్సింహా రాజు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




కులమతాలు వేరైనా మొదటిగా మనమందరం భారతీయులమన్న విషయాన్ని మర్చిపోవద్దని.. సామరస్యమే సమాజానికి రక్ష అని, దీనికి ప్రతీకగా బాలానగర్ పోలీస్ స్టేషన్ ఉన్నదని సీఐ నర్సింహా రాజు పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా శుక్రవారం బాలానగర్ డివిజన్ పరధిలోని ముస్లిం మత పెద్దలతో పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ నర్సింహా రాజు పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ అన్ని కులాలు, మతాల వారు సోదరభావంతో మెలగడం మంచి సంప్రదాయమన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ శాంతియుత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలన్నారు. ముస్లింలకు రంజాన్ మాసం పవిత్రమైనదని, నమాజ్ సమయంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా మస్జిద్ పెద్దలు చర్యలు తీసుకోవాలన్నారు, దీనిపై ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని పేరొన్నారు. ఏ సమస్య వచ్చినా మత పెద్దలు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సంఘవిద్రోహ శక్తులు ఎవరైనా మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసిన వారి పైన చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. బాలానగర్ పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు, బాలానగర్ పోలీసులకు మీ వంతు సహకారం అవసరమని అందుకే డివిజన్ల వారీగా పీస్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యవసర, ఆపద సమయంలో డయల్ 100 కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. భద్రతాపరంగా పోలీసుశాఖ పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉందని, అన్ని మతాల వారు ప్రశాంత వాతావరణంలో పండగలను జరుపుకోవాలని, అందుకు ప్రజలు పోలీసు వారికి సహకరించవలసిందిగా సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రాంనారాయణ్, హాజీ మియా, సరళ ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా అకాడమిక్ ఫెయిర్ ప్రదర్శన...

### పురాణాలను కండ్లకు కట్టినట్టు చూపించిన విద్యార్థులను ప్రశంసించిన ఎజిఎం వేణుగోపాల్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి, వివేకానంద నగర్ మాధవరం నగరంలోని నారాయణ పాఠశాల విద్యార్థులు అకాడమిక్ ఫెయిర్ ప్రదర్శనను అద్భుతంగా నిర్వహించారు. విద్యార్థులందరూ తమ విభాగాలలో విజ్ఞాన ప్రతిభను చాటుతూ తల్లిదండ్రులకు మరియు ప్రేక్షకులకు కనువిందు కలిగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నారాయణ విద్యాసంస్థల ఏజీఎం వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ పురాణాలను కళ్ళకు కట్టినట్లుగా చూపిస్తూ, వారు పుస్తకాలలో నేర్చుకున్న జ్ఞానాన్ని కళ్ళ ముందు అద్భుతంగా ప్రదర్శించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రిన్సిపల్ శ్వేతా, ఆర్ఐ కృష్ణ, ఏవో అవినాష్, అకాడమిక్ డీన్ ప్రత్యూష, వైస్ ప్రిన్సిపల్స్ కవిత, లక్ష్మీ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకలులో భాగంగా, స్వామి వారి కళ్యాణం ఊరేగింపు అగ్ని గుండాల ప్రదర్శన..

### కుటుంబ సమేతం గా, బండి రమేష్, జీవీఆర్, ప్రత్యేక పూజలు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మహాశివరాత్రి పురస్కరించుకొని కూకట్ పల్లి గ్రామ కొత్త శివాలయం లోని శ్రీ ద్వాదశ భువనేశ్వరి జ్యోతిర్లింగేశ్వర స్వామి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణం ఊరేగింపు అగ్ని గుండాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి పల్లకి సేవ జరిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కుటుంబ సమేతంగా స్వామివారి పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు దంపతులు, కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మహిళా అధ్యక్షురాలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే ఎవరినీ వదిలిపెట్టం

(మొదటి పేజీ తరువాయి)..

ఇదేమి రాజ్యం..? కాంగ్రెస్ నాయకులు ఎందుకు భయపడుతున్నారు..? బీఆర్ఎస్ పార్టీని చూస్తేనే కాంగ్రెస్ నాయకులకు భయం పుడుతోందని వ్యాఖ్యానించారు. కొల్లాపూర్ నియోజకవర్గానికి జూపల్లి కృష్ణారావు టూరిస్ట్ మంత్రిగా వ్యవహరిస్తున్నారని, ఎప్పుడో ఒకసారి మాత్రమే ఆయన నియోజకవర్గానికి వస్తున్నారని విమర్శించారు. సన్న వడ్లకు బోనస్ అని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం బోగస్ చేసిందని, రైతు భరోసా, రుణమాఫీ గ్రామాల్లో సగం మందికి కూడా రాలేదని ఎండగట్టారు.

లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత కేసిఆర్ ది : మరోవైపు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడుతూ... కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి లక్షల ఎకరాలకు సాగునీటిని అందించిన ఘనత కేసీఆర్ దని, పాలమూరు రంగారెడ్డి, డిండి ప్రాజెక్టులు కేసీఆర్ హాయంలో 60 శాతానికి పైగా పూర్తయ్యాయని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం నార్లాపూర్ వద్ద పంప్ హౌజ్ ను కూడా ప్రారంభించిందని, ఇప్పుడున్న ప్రభుత్వం నిజంగా నీళ్లు ఇవ్వాలనుకుంటే 8 టీఎంసీల నీటిని ఎత్తిపోయడానికి వ్యవస్థ సిద్ధంగా ఉందని తెలిపారు. గత 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల్లో ఒక తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదని ఎండగట్టారు. కొడంగల్ - నారాయణపేట్ ఎత్తిపోతల పథకం వల్ల పాలమూరు రంగారెడ్డి కంపోనెంట్స్ తీసివేయడం వల్ల 4.5 లక్షల ఎకరాలకు నష్టం జరుగుతుందని, ఈ ప్రాజెక్టుకు బీమా నుంచి కాకుండా జూరాల నుంచి నీటిని తీసుకుంటే మంచిదని ఇంజనీర్లు చెబుతున్నారని, ప్రభుత్వం ఈ సూచనను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు.

## ప్రపంచాన్ని శాసిస్తూ నడిపించే శక్తిగా సైన్స్ కీలక పాత్ర పోషిస్తుంది

### ప్రభుత్వ మోడల్ కళాశాల ఇన్చార్జ్ భవాని

పర్వతగిరి,28ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:



ప్రపంచాన్ని శాసిస్తూ నడిపించే శక్తిగా సైన్స్ కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వ మోడల్ జూనియర్ కళాశాల ఇంచార్జ్ భవాని అన్నారు. శుక్రవారం పర్వతగిరి మోడల్ కళాశాలలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా జరిగిన సైన్స్ ఫేర్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడుతూ... సైన్స్ అనేది మన దైనందిన జీవితంలో అత్యంత కీలకమైన అంశం. యువ చైతన్య యూత్ అసోసియేషన్ ధరావత్ రాజేందర్ నాయక్ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపర్డెంట్ బానోత్ దేవిలాల్ ఆదేశాల మేరకు పర్వతగిరి మండలంలో ప్రభుత్వం మోడల్ జూనియర్ కళాశాలలో నేషనల్ సైన్స్ డే, పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వారి యొక్క ప్రతిభ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అందులో కే.శివప్రసాద్ టీం ప్రథమ, కే.అశ్విని టీం ద్వితీయ బహుమతులను గెలుచుకున్నారని తెలిపారు. విజేతలకు కళాశాల ఇన్చార్జ్ భవాని బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుమన, రాజేశ్వరి, వేణుగోపాల్, కల్పన, సురేష్, విద్యార్థిని విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999